www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 21 , పేజీలు : 12 వెల:రూ.5/-



ఆర్టీసీ తొలి మహిళా డ్రైవర్ సరిత ను సెక్రటేరియట్ లో అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆర్టీసీ లో తొలి మహిళా డ్రైవర్ గా అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలిపిన డ్రైవర్ సరిత
హైదరాబాద్ వెలుతురు జూన్ 16:

# శెభాష్.. కలెక్టర్ గారూ..

- ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ భేష్
- సర్కారీ దవాఖానాల్లో సేవలపై నమ్మకాన్ని పెంచారు
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి ప్రశంసించిన కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ వెలుతురు జూన్ 16:**
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేశారు. గత కొన్నేళ్లుగా తలనొప్పి, ముక్కుదిబ్బడ, నాసిక అడ్డంకి, సైనసైటిస్ తో బాధపడుతున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి సర్జరీ చేయించుకున్న విషయాన్ని తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సర్కారీ ఆసుపత్రిలో చేరి సర్జరీ చేయించుకోవడాన్ని అభినందించారు. "కలెక్టర్ గారు... శేభాష్. కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందే అవకాశమున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకోవడం శుభపరిణామం. ఆధునిక సదుపాయాలు, అనుభవజులైన వైద్యులున్న సర్కారీ దవాఖానాల్లో నాణ్యమైన వైద్య సేవలందుతాయనే నమ్మకాన్ని కలిగించినందుకు నా ప్రత్యేక అభినందనలు"అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# మోడీకి అత్యుత్తమ పురస్కారం




**న్యూఢిల్లీ, జూన్16 ( వెలుతురు):**
సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

- సరి చేసేందుకు రోజుకు 18గంటల కష్టం
- రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి

**రంగారెడ్డి,జూన్16( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ







# నేటినుంచే రైతుభరోసా అందచేత

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



# జూలైలో పక్కాగా స్థానిక ఎన్నికలు?

- మంత్రుల సమావేశం కీలక నిర్ణయం
- ఎన్నికలను జరిపే విషయంలో మల్లగుల్లాలు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులే పూర్తి చేసుకునేలా వెసులుబాటు

- ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సహాయం
- 2.65 లక్షల మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు
- 71 వేల ఇండ్లు గ్రౌండింగ్
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16 :**
మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కంట్రాక్టర్ మోడ్ నుంచి



ఉట్నూరు మండలం బిర్సాయిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# స్కిల్ ఇండియా విధానాలను తెలంగాణాలో సమర్థవంతంగా అమలు చేస్తాం

- కేంద్ర మంత్రి జయంత్ చౌధరి

- ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా, జాబ్ మేళాలను హైదరాబాద్ లో ప్రారంభించిన కేంద్ర మంత్రి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16, 2025:**
ప్రత్యక్ష శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా యువతను సాధికారులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సోమవారం రోజున హైదరాబాద్ బషీర్ బాగ్ 'లా కాలేజీ' వేదికగా ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా(పీఎంఎన్ఏఎం), జాబ్ మేళాలను నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక స్ఫూర్తి మంత్రిత్వశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యాశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీ జయంత్ చౌధరి ఈ

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

- ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో,
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం,
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం,
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్


**హైదరాబాద్,జూన్16( వెలుతురు):**
సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి



# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

- విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
- ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం,జూన్16( వెలుతురు):**
వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.
విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ



# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్,జూన్16( వెలుతురు):**
కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

## మోడీకి అత్యుత్తమ పురస్కారం

వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

## నేటినుంచే రైతుభరోసా అందచేత

**హైదరాబాద్,జూన్16( వెలుతురు):**

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## జూలైలో పక్కాగా స్థానిక ఎన్నికలు?

**హైదరాబాద్,జూన్16( వెలుతురు):**

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది. సోమవారం నిర్వహించిన మంత్రుల సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. జులైలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలా..? లేదా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్ పెట్టి తర్వాత పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలా..? అన్నదానిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా రైతుభరోసా, స్థానిక సంస్థల ఎన్నికలపైనే డిస్కషన్ జరిగింది. ఇవాళ్టి సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడనుందని అంతా భావించారు. అనుకున్నట్టుగానే నిర్ణయం వెలువడినా ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తారనేది కేబినెట్ సమావేశంలోనే తేల్చే అవకాశం ఉంది. ఎన్నికల సన్నద్ధతను సీఈవో కు తెలియజేస్తే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయి. ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను ఓటర్లు ఎన్నుకుంటారు. ఎన్నికైన ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అలాగే జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ ను ఎన్నుకుంటారు. పంచాయతీ ఎన్నికల విషయానికి వస్తే.. ఓటర్లు వార్డు సభ్యులకు, సర్పంచ్ కు నేరుగా ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఇండిపెండెంట్ గుర్తులపైనే ఎన్నికలు జరుగుతాయి. వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. దీంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనుంది.

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

## స్కిల్ ఇండియా విధానాలను తెలంగాణాలో సమర్ధవంతంగా అమలు చేస్తాం

కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రాముఖ్యతని ప్రస్తావిస్తూ, విద్య, నైపుణ్యాభివృద్ధి అంశాల పట్ల ఎన్ఈపీ సమగ్రమైన సంపూర్ణమైన విధానాన్ని కలిగి ఉందని తెలిపారు. "ఈరోజున మన యువతకు విస్తృతమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి" అని అంటూ యువత ఎప్పటికప్పుడు తమను తాము బేరీజు వేసుకుంటూ, కొత్త నైపుణ్యాలను సొంతం చేసుకుంటూ, పని ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా తమను తాము మలుచుకోవాలని సూచించారు. స్కిల్ ఇండియా విధానాలను తెలంగాణాలో సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలు మారుమూల, గ్రామీణ ప్రాంతాలు సహా అన్ని ప్రాంతాల్లో కచ్చితంగా అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయ సాధన ఆదర్శానికి అనుగుణంగా ఈ కార్యక్రమం సమాజంలోని అన్ని వర్గాలతో కూడిన సమ్మిళిత వృద్ధికి ఊతమిస్తుందని చెప్పారు. "సమానత్వం, సమ్మిళితత్వం, అందరికీ అందుబాటులో అవకాశాలకు ప్రోత్సాహమిస్తూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతను సాధికారులను చేయాలన్న మా నిబద్ధతకు ఈ కార్యక్రమం ఒక ఉదాహరణగా నిలుస్తోంది" అని శ్రీ చౌధరి పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో కీలక పరిశ్రమల నేతలు సహా దాదాపు 80-100 కంపెనీలు, స్థానిక సంస్థలు పాల్గొన్నాయి. వివిధ రంగాలు, వ్యాపారాలకు చెందిన సుమారు 25 కంపెనీలు ఉద్యోగార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను కల్పించాయి.



దాంతో యువత పనిలో శిక్షణ పొందుతూనే ఆదాయాన్ని సమకూర్చుకునే వీలు కలుగుతుంది. కంపెనీలకు, యువతకు మార్గదర్శనం చేసేందుకు వివిధ స్కిల్ సెక్టార్ కౌన్సిళ్ళ ప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. అప్రెంటిస్ షిప్ అవకాశాలకు తోడుగా బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక కంపెనీలు పాలుపంచుకున్న జాబ్ మేళాను కూడా నేటి కార్యక్రమంలో నిర్వహించారు. స్వయం-ఉపాధి, విద్యా రుణాలు, అంకుర పరిశ్రమలకు మద్దతు వంటి ఆర్థిక సేవల గురించి ఈ సంస్థలు సమాచారాన్ని, సహాయాన్ని అందించి, యువతను సాధికారులను చేసే ఏక గవాక్ష కేంద్రంగా పని చేశాయి. కార్యక్రమంలో హైదరాబాద్, పొరుగు జిల్లాల యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక స్ఫూర్తి మంత్రిత్వశాఖ (ఎంఎస్ డీఈ) ఆధ్వర్యంలో ఏర్పాటైన అప్రెంటిస్ షిప్, జాబ్ మేళా కార్యక్రమం, ప్రధానమంత్రి నవ భారత్ సంకల్పనికి అనుగుణంగా పారిశ్రామిక భాగస్వామ్యాల బలోపేతం, అవగాహన పెంపు, ఉత్తమ నైపుణ్యం, ఆత్మవిశ్వాసం గల యువతను సిద్ధం చేసే ఒక చక్కని వేదికగా మారింది.






## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులే పూర్తి చేసుకునేలా వెసులుబాటు

లబ్దిదారులు నేతృత్వంలోని నిర్మాణం ( బి ఎల్ సి) మోడ్ లో చేపట్టి పూర్తిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం , మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్నివిస్మరించారని రాష్ట్రంలో అవసరమైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చేసిన వాగ్దానాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు.

పది సంవత్సరాలలో 60 వేల ఇండ్లను మాత్రమే అరకొరగా పూర్తి చేశారని త్రాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ , విద్యుత్ వంటి కనీస సదుపాయాలను విస్మరించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న 1.61 లక్షల ఇండ్లను రూ. 640 కోట్లతో పూర్తిచేసి 98 వేల మంది లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇంకా 69 వేల ఇండ్లు అసంపూర్తిగా వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వీటిని బి ఎల్ సి మోడ్‌లో పూర్తిచేస్తామని తెలిపారు. ఇందుకోసం అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి కేటాయించాలని ఈ ప్రక్రియను వీలైనంత త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

2.65 లక్షల ఇందిరమ్మ లబ్దిదారులకు మంజూరు పత్రాలు

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 2.65 లక్షల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 71వేల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని దాదాపు మూడు వేల ఇళ్లు గోడలు, శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.

### పులివెందుల రాజకీయం చేస్తే..

## తోక కట్ చేస్తా


అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.భోగాపురం ఎయిర్‌పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు. గూగుల్ డేటా హబ్‌గా విశాఖ కానుందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ఎ÷-లాంటు వస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్లను కాపాడింది ఎన్డీయే ప్రభుత్వమేనని... ఇటీవల ఆర్థిక ప్యాకేజీ కూడా వచ్చిందని పేర్కొన్నారు. 'విశాఖపై అభిమానంతో ఎన్నో చేస్తున్నాం...అభివృద్ధిలో రాజీ పడను. రైల్వేజోన్‌కి భూమి కేటాయించాం.. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి మద్దతు ఇచ్చి...మూడు రాజధానులు అన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చారు. విశాఖను టూరిజం హబ్‌గా చేస్తాం...ఆకాశమే హద్దుగా విశాఖను అభివృద్ధి చేస్తాం. పాఠశాలలు తెరిచే లోపు...తల్లికి వందనం ఇస్తామని చెప్పాం, మాట నిలబెట్టుకున్నాం. ఎంతమంది పిల్లలు ఉన్నా..తల్లికి వందనం ఇచ్చాం. ఈ విషయాన్ని కాలర్ ఎత్తుకొని కార్యకర్తలు చెప్పాలి.అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు లేవు. డీఎస్సీ నోటిఫికేష్ ఇచ్చాం. వైసీపీ హయాంలో ఒక టీచర్ ఉద్యోగం ఇవ్వలేదు. దీపం పథకాన్ని నేనే ప్రారంభించాను..ఇప్పుడు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. రోడ్డు మీద గుంత లేకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రూ.21 వేలు ఇస్తాం. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని రాజకీయ సమాధి చేశాం. 2019 ఎన్నికల ముందు నన్ను మోసం చేశారు' అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జగన్ మీడియాలో బాబాయ్‌కి గుండెపోటు అని అసత్య ప్రచారం చేశారు. ఆ రోజు నేను దోషులను జైల్లో పెట్టి ఉంటే...మనం అప్పుడు ఓడిపోయే వాళ్లం కాదు. బాబాయ్ హత్యపై... నాటకాల రాయుడు నాటకాలు ఆడాడు. నారాసుర రక్త చరిత్ర అని అన్నాడు. కోడి కత్తి, గులక రాయి డ్రామాలు ఆడారు..మొన్నే ఆయన ఇంటి దగ్గర అగ్నిప్రమాదం డ్రామా ఆడారు. పొదలిలోకి వెళ్లాడు.. అక్కడ రైతులను రెచ్చగొట్టారు..ఎదురొస్తే...తొక్కిస్తామని ప్లకార్డ్స్ ప్రదర్శించారు. నా వద్ద...మీ రౌడీయిజం చెల్లదు.. నేను ప్రజాస్వామ్య బద్ధంగా వెళ్తాను. గంజాయి , డ్రగ్స్‌కి రాష్ట్రంలో చోటు లేదు. రౌడీలకు వత్తాసు పలికితే కఠిన చర్యలు. నేను రాజకీయ పోరాటం చేశాను..నాకు ఎవరి మీద కక్ష లేదు, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం..ఎవరు తప్పు చేసినా వదిలే ప్రసక్తి లేదు. వాట్సాప్ గవర్నెన్స్‌కి శ్రీకారం చుట్టాం. ఏపీ రోడ్లను బ్రహ్మాండంగా తయారు చేసే బాధ్యత నాది..పోర్టు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. ఈ నెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి. ఇంకా టైమ్ ఉంది..యోగా ప్రాక్టీస్ చేయండి..5 లక్షల మందికి టీ షర్ట్స్ ఇస్తున్నాం. మొన్నటి ఎన్నికల్లో 94 శాతం రేటు సాధించాం. 2029 ఎన్నికల్లో మళ్లీ మనం ఘన విజయం సాధించాలి' అని సీఎం చంద్రబాబు కోరుకున్నారు.

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు

**- నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ**

**న్యూఢిల్లీ,జూన్16( వెలుతురు):**

దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు పక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.



వెలుతురు



మంచి మిత్రులు, ఉద్యమ సహచరులు, గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ అంబాల నారాయణ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు, మీ..అయిలి వెంకన్న గౌడ్.

హైదరాబాద్ వెలుతురు జూన్ 16:




## రాజేంద్ర నగర్ ప్రొ,, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలంలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

రైతులకు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వందలాది రైతు వేదికల్లో రైతులు నెట్టుగా వీక్షిస్తున్నారు

రైతన్నల ఆశీర్వాదంతో తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అంటేనే రైతుల సంక్షేమం అనే విధంగా అన్ని రకాల చర్యలు చేపడుతుంది

రైతు శాస్త్రవేత్తలతో యాంత్రీకరణ ,నూతన మెలకువలు ,విత్తనాలు అనేక రకాల సాగు పద్ధతులు వరి సాగు మాత్రమే కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటలు వేసేలా వ్యవసాయ శాఖ ను స్వయంగా రైతు అయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి పర్యవేక్షణ లో ముందుకు పోతుంది

రైతు రుణమాఫీ ,రైతు భరోసా , సన్న వడ్ల కు 500 బోనస్ అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం

ఈ దేశానికి రైతు వెన్నముఖ

రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ముందుకు పోదు

రైతుల సంక్షేమ దృశ్య..ఈ ప్రభుత్వం మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేలా ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్న

ఈ ప్రభుత్వం దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ వ్యవసాయాన్ని తీసుకుపోయే విధంగా ఉండాలి..

రైతన్నలందరికీ శుభాకాంక్షలు..

హైదరాబాద్ వెలుతురు జూన్ 16:

# బల్కంపేట కళ్యాణోత్సవం, రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించాలి

- జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కళ్యాణోత్సవం
- కళ్యాణం రోజు రాష్ట్ర నలుమూలల నుండి ఇతర రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు వస్తారు
- భక్తులకు ఎలాంటి కలగకుండా చూడాలి
- దేవాలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ వెలుతురు జూన్ 16:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బోనాలను, బల్కంపేట కళ్యాణోత్సవం, రథోత్సవం వైభవోపేతంగా




నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎండోమెంట్ వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ విభాగాల అధికారులతో సమావేశం ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా మంత్రి సమక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూలై 1న శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో జరిగే కళ్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాల పై అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ ,చిన్నపిల్లలు ,మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం బారికేడ్లు , క్యూలైన్ లలో ఇబ్బందులు తలెత్తాయని సీసీ కెమెరాల తో నిరంతర భద్రత పర్యవేక్షణ చేయాలనివిద్యుత్ సరఫరా లో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త



చర్యలు తీసుకోవాలని, మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ,జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.విద్యుత్ కేబుల్ లు వ్రేలాడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి శానిటేషన్ కోసం అదనంగా ప్రత్యేక సిబ్బంది ,మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు మెయిన్ రోడ్డు పై లైటింగ్ డెకరేట్ , పెద్ద లైట్స్ ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉచిత ప్యూరిఫైడ్ మంచినీటి సరఫరా ,అదనంగా వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు,హెల్త్ క్యాంప్ లు, అంబులెన్స్ ల ఏర్పాటు చేయాలన్నారు.నిరంతర లైవ్ సరఫరా, పబ్లిక్ అనౌన్స్మెంట్, స్క్రీన్ లు ఏర్పాటు చేయాలి,పోలీస్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని



అమ్మవారి కళ్యాణ మహొత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణం ,రథోత్సవం నాడు సమాచార శాఖ ,పోలీస్, రెవెన్యూ, జిహెచ్ఎంసి, దేవాదాయ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయాలని తెలిపారు. గత సంవత్సరం గుడి లోపల అభిషేకం జరుగుతుంటే భక్తులను ఆపడం వల్ల కొంత తోపులాట జరిగింది.. అలాంటి పరిస్థితి రావద్దు.. భక్తులను అనుమతివ్వాలి డీజే సౌండ్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది.ఇబ్బందులు లేనంత వరకు సౌండ్ పెట్టుకొని ఆట పాట నృత్యం చేసుకోవాలన్నారు బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కళ్యాణం విజయవంతం చేయడానికి స్థానికులంతా ముందడుగు వేయాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మి,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,ఎమ్ఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్, అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్ రావు,కార్పొరేటర్ సరళ,పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, ఎండోమెంట్, ఎలక్ట్రిసిటీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

- కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ
- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి...
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష



హైదరాబాద్ వెలుతురు జూన్ 16:
రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

ములుగు,జూన్16( వెలుతురు):
స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేదు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేదు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్టాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్టాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థైర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

# సంపాదకీయం..

## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళు తుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్ముజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# ఖోమేనీ హత్యకు యత్నాలు

## బంకర్‌కు తరలించిన ఇరాన్ అధికారులు

**టెహ్రాన్, జూన్16( వెలుతురు):**
ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మరింత ముదురుతున్నది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికారుల తోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవేత్తలు మృతిచెందారు.



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని కూడా లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ దళాలు దాడులు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వారు ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇక ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఈ బాలిస్టిక్ క్షిపణుల దాడిని ఇజ్రాయెల్ గొప్పగా చెప్పుకునే ఐరన్ డోమ్ కూడా అడ్డుకోలేకపోయింది. శత్రుదుర్భేధ్య రక్షణ వ్యవస్థగా చెప్పుకునే దానిని ఇరాన్ క్షిపణులు చీల్చుకుంటూ వెళ్లి ఇజ్రాయెల్ భూభాగంలో పడుతున్నాయి. దీంతో ప్రధాన నగరాలైన టెల్ అవీవ్, జెరూసలెంలో భారీ నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులతో జెరూసలెంలో సరైన్ మోతలు వినిపించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. అదేవిధంగా జెరూసలెం, టెల్ అవీవ్ మీదుగా క్షిపణులు దూసుకొచ్చాయని వెల్లడించింది. వాటిలో కొన్ని క్షిపణులను మధ్యలోనే తాము కూల్చివేశామని పేర్కొంది. సౌత్‌వెస్ట్ రీజియన్‌లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశామని ప్రకటించింది. అయితే హైఫా పట్టణంలో భారీగా మంటలు ఎగసిపడటం కనిపించిందని అంతర్జాతీయ మీడియా ఆర్టీ ఇంర్నేషనల్ వెల్లడించింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని తెలిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్టు మీడియా కథనాలు వెలువరించాయి. తమ తదుపరి లక్ష్యంగా ఆయన మారవచ్చునని ఒక సీనియర్ అధికారి వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. ఇరాన్ స్వచ్ఛందంగా తన అణు కార్యక్రమాన్ని తొలగించుకునే వరకు లేదా దానిని ఇరాన్ పునర్‌నిర్మించుకోవడం అసాధ్యంగా మారినప్పుడు మాత్రమే ఈ సంక్షోభానికి తెర పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హత్య చేయాలనే ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వీటో చేశారని ఇద్దరు అమెరికా అధికారులు తెలిపారు. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ప్రశ్నించగా తాను దానిలోకి వెళ్లబోవడం లేదని తెలిపారు. ఇరాన్‌పై దాడుల గురించి అమెరికాకు ముందస్తు సమాచారం అందజేసినట్టు ఆయన తెలిపారు.

## ఇరాన్ దాడుల్లో ధ్వంసమైన యూఎస్ ఎంబసీ

- టెలిఅవివ్ యూస్ కార్యాలయం మూసివేత



**టెల్ అవివ్,జూన్16( వెలుతురు):**
ఇరాన్ ఆదివారంనాడు జరిపిన క్షిపణి దాడుల్లో టెల్ అవివ్ లోని అమెరికా రాయబార కార్యాలయం భవంతి దెబ్బతినడంతో తాత్కాలికంగా మూసివేశారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ మకబి సోమవారంనాడు ధ్రువీకరించారు. ఈ దాడిలో యూఎస్ దౌత్య సిబ్బంది మృతి చెందడం కానీ, గాయపడటం కానీ జరగలేదు. అయితే, పేలుడు ధాటికి యూఎస్ ఎంబసీ భవంతి దెబ్బతినట్టు సోషల్ వీడియోలో పోస్ట్ చేసిన వీడియోల్లో కనిపిస్తోంది. ఎంబసీ బ్రాంచ్ సమీపంలో ఇరాన్ క్షిపణి దాడితో స్వల్పమైన డ్యామేజ్ జరిగిందని, సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా సోమవారంనాడు కార్యాలయానికి మూసివేశామని మకబి తెలిపారు. కాగా, భవంతి సమీపంలో క్షిపణి దాడితో యూఎస్ కార్యాలయ భవంతి విండో గ్లాసులు దెబ్బతిన్నాయి. ఎమ్జర్జె÷న్సీ ప్రోటాకాల్‌కు అనుగుణంగా ఎంబసీ సిబ్బందిని సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు కోరారు.

# అన్నా... చెల్లెమ్మ ప్రేమ..

**హైదరాబాద్, జూన్16( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వంకుట్ల తారకరామారావు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయ విభేదాలు ఇటీవల బయటపడ్డాయి. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా ప్రకటించడం కవితకు నచ్చలేదు. దీంతో డీయర్ డాడీ.. అంటూ కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. పార్టీలోని లోపాలను బయటపెట్టింది. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై కవిత స్పందించడం చర్చనీయాంశమైంది.తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత, కేటీ రామారావు (కేటీఆర్) మధ్య పార్టీ వ్యవహారాలపై విభేదాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కవిత, ఫార్ములా- ఈ కేసులో కేటీఆర్‌కు యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) జారీ చేసిన తాజా నోటీసును తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాజకీయ ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా కవిత ఆరోపించారు. ఈ సంఘటన రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా, బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది.కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఏసీబీ, కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కేసులో భాగంగా, ఏసీబీ ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను రెండుసార్లు విచారించింది. అలాగే, జనవరి 16న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు కూడా కేటీఆర్ హాజరయ్యారు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మీడియాతో మాట్లాడుతూ, ఈ నోటీసును రాజకీయ



ప్రతీకారంగా అభివర్ణించారు. "మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన నోటీసు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసును మళ్లీ జారీ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, వారి వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడతాం," అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్పందన, కవిత- కేటీఆర్ మధ్య విభేదాల పుకార్లను తిప్పికొట్టడమే కాకుండా, బీఆర్ఎస్‌లో ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నంగా కనిపిస్తుంది.బీఆర్ఎస్ కోణంలో.. కవిత ఆరోపించినట్లు, ఈ నోటీసు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి జారీ చేసినదిగా భావిస్తున్నారు. ఫార్ములా-ఈ కేసు గతంలోనూ వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ నోటీసు బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపరచడానికి ఉపయోగపడుతుందని వారు వాదిస్తున్నారు.ఏసీబీ కోణంలో.. ఫార్ములా- ఈ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొంటోంది. కేటీఆర్, అరవింద్ కుమార్‌లపై నమోదైన కేసు ఆధారంగా, విచారణను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా ఏసీబీ భావిస్తుంది.ఈ నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తుతూ, ఈ నోటీసును రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం, అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గత ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నామని వాదిస్తోంది. ఈ వివాదం, రాబోయే రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన తాజా నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో మరో వివాదానికి తెరలేపింది. కవిత ఈ నోటీసును రాజకీయ కుట్రగా ఖండించడం, బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత ఉద్ధృతం చేసింది. ఈ ఘటన, రాజకీయాల్లో చట్టపరమైన విచారణలు, రాజకీయ ఉద్దేశాల మధ్య సన్నని గీతను స్పష్టం చేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# రామ్మోహననాయుడికి పరీక్ష... ఎలా నెగ్గుకొస్తారో...

**హైదరాబాద్, జూన్16( వెలుతురు):**
పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ శాఖలో చాలా రకాల మార్పులు వచ్చాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అహ్మదాబాద్ లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర క్యాబినెట్ లో ఏపీకి సముచిత స్థానం దక్కింది. ఉత్తరాంధ్రకు చెందిన యువ ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర పౌర విమానయాన శాఖ దక్కింది. నాలుగు పదుల వయసు దాటని ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి సీఎం చంద్రబాబు వరకు రామ్మోహన్ నాయుడు పట్ల సానుకూలత ఉంది. పౌర విమానయాన శాఖలో కింజరాపు రామ్మోహన్ నాయుడు దూసుకుపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆ మంత్రిత్వ శాఖ నిర్వర్తిస్తున్న రామ్మోహన్ నాయుడుకు కాస్త ఇబ్బందికరమే. రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత పౌర విమానయాన శాఖ దూకుడు నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. విమాన ప్రయాణికుల సౌకర్యాలను పెద్దపీట వేస్తూ పౌర విమానయాన శాఖ తన సేవలను విస్తరిస్తూ వస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానానికి ప్రమాదం జరగడం విషాదం నింపింది.భారతదేశ పౌర విమానయాన చరిత్రలో ఇది అతి పెద్ద దుర్ఘటన. పౌర విమానయాన రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రైవేటు రంగంలో సైతం విమానాల ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. దేశీయ అంతర్జాతీయ విమాన సేవలను అన్ని ప్రైవేటు రంగంలో సంస్థలు నిర్వహించగలుగుతున్నాయి. అయితే విమాన ప్రయాణికులకు సేవలందించడం కంటే లాభాలకు పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల విశాఖ నుంచి ఇతర ప్రాంతాలకు నడిచే విమాన సేవలను కొన్ని ప్రైవేటు సంస్థలు



నిలిపివేశాయి. దీంతో ఉత్తరాంధ్రకు చెందిన విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవ చూపారు. ప్రైవేటు సంస్థలతో మాట్లాడడం ద్వారా కొన్ని విమాన సర్వీసులను పునరుద్ధరించగలిగారు.భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున విమానాశ్రయాలను మంజూరు చేయడంలో కూడా విజయవంతం అయ్యారు. పర్యాటక రంగంలో విమానయాన సేవలను భాగస్వామ్యం చేయడంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారు. పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ శాఖలో చాలా రకాల మార్పులు వచ్చాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అహ్మదాబాద్ లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనతో ప్రైవేటు సంస్థలు భద్రతాపరమైన అంశాలలో పూర్తిస్థాయి శ్రద్ధ పెడుతున్నాయా? అన్న అనుమానాలు బలంగా కలుగుతున్నాయి. ముఖ్యంగా కాలం చెల్లిన విమానాలు, నిత్య తనిఖీలు లేవని స్పష్టమవుతోంది. పౌర విమానయాన శాఖకు ఇది సవాల్ గా మారుతుంది. సంబంధిత మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు పై ఒత్తిడి పెరుగుతోంది. అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయని తెలుస్తోంది.కింజరాపు రామ్మోహన్ నాయుడు దూకుడు కలిగిన నాయకుడు. మంచి వాగ్దాటి ఉన్న నేత. వరుసగా మూడుసార్లు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. తండ్రి ఎర్రం నాయుడు అకాల మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. మూడుసార్లు గెలిచి జాతీయస్థాయిలో తన సత్తా చాటుకున్నారు. అంతర్జాతీయ వేదికల్లో సైతం ఆయన చురుగ్గా మాట్లాడేవారు. ఎర్రం నాయుడు కు జాతీయస్థాయిలో ఉన్న గుర్తింపు రామ్మోహన్ నాయుడుకు సైతం వర్తించింది. తండ్రికి మించిన తనయుడిగా గుర్తింపు పొందారు రామ్మోహన్ నాయుడు. అటువంటి యువనేత పౌర విమానయాన శాఖలో తనకు ఎదురవుతున్న సవాళ్లను ఎలా అధిగమిస్తారో చూడాలి.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ప్రకటించాలి.

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ ను ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు జూబ్లీహిల్స్ అసెంబ్లీ టికెట్ లేదా సికింద్రాబాద్ ఎంపీ సీట్ హామీ ఇస్తామని కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాల నాయకుడు నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని వివిధ సమీకరణలో భాగంగా అప్పుడు టికెట్లు నిరాకరించారని జనాభాలో 50 శాతం పైగా ఉన్నటువంటి బీసీలకు న్యాయం జరగాలంటే నవీన్ యాదవ్ కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాల్సిందేనని లింగంగౌడ్ అన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్ కుమారునిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొదటి నుంచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉండే వ్యక్తి నవీన్ యాదవ్ గారని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అతనికి టికెట్ ఇచ్చి సామాజిక న్యాయం పాటించాలని కోరారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీల రిజర్వేషన్ల అంశం తేలకుండా స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించి బీసీలను గందరగోళానికి గురి చేయవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని అప్పటిదాకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించొద్దని అన్నారు.

## పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం


- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి జూన్ 16 వెలుతురు:** పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న ( పాప గుడి ) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం అతి పురాతనమైన ఆలయం, పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయాలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్నిపెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా ఫౌండేషన్ ధర్నా ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదుతో శంకర్పల్లి ఫతేపూర్ బ్రిడ్జిపై తారు రోడ్డు

- అసంపూర్తిగా ఉన్న తీగల బ్రిడ్జి నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి లేకుంటే నిరాహార దీక్ష





**శంకర్పల్లి వెలుతురు జూన్ 16**

గత రెండు నెలలుగా శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ సభ్యులు ధర్నా, వీడియో, RDO కి ఇచ్చిన ఫిర్యాదు వల్ల స్పందించిన అధికారులు ఎట్టకేలకు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చడమే గాక వాటిపై తారు రోడ్డు వేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా శంకర్పల్లి నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు గల ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఇంకా పూడ్చలేదు. ఈ రోడ్డు దుస్థితి వల్ల ఇద్దరు వ్యక్తులు చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. గమనించదగ్గ విషయం ఏమంటే ఈ గుంతలను కూడా పూడ్చి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించకుంటే ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సేవ ఫౌండేషన్ సభ్యులు నిరాహార దీక్ష చేస్తారని నరేష్ కుమార్ హెచ్చరించారు. ప్రణకుల సౌకర్యార్థం ధర్నా చేసిన సేవ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వేనేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మహేందర్ రెడ్డి, కరాటే రవీందర్ యాదవ్, జన్వాడ రాజు, బసవరాజు, మేకన్ గడ్డ రాజు, గంగాధర్, ధాస్తగిరి తదితరులను ప్రజలు అభినందించారు.

## జగదీశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్, శిరీష సత్తూర్...



**కూకట్ పల్లి జూన్ 16 వెలుతురు:** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ ని వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ లు సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, పద్మ, గాయత్రి , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి జూన్ 16 వెలుతురు:** బాచుపల్లి లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 7వ బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా. సత్యం శ్రీరంగం, ప్రాంతీయ వ్యాపార అధిపతి మేరీ విక్టోరియా జార్జ్, బ్రాంచ్ హెడ్ సంతోష్ రెడ్డి, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ గంట శ్వేత ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కొత్త శాఖ మంచి సేవలతో వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషి స్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బాచుపల్లి బ్రాంచ్ విజయవంతంగా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ, హైదరాబాదు నగరం, బాహ్య రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు గృహ, గృహేతర రుణాలు అందించేందుకు "ఎమర్జింగ్ మార్కెట్లు" అనే కొత్త విభాగాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా ఎల్‌బి నగర్, నర్సింగి, శేరిలింగం పల్లి, బాచుపల్లి, కోంపల్లి, ఘట్‌కేసర్, శంషాబాద్ ప్రాంతాల్లో కొత్త శాఖలు ప్రారంభించ బడ్డాయి అన్నారు. ఈ శాఖల ద్వారా రూ 15 లక్షల నుండి 15 కోట్ల వరకు ప్రారంభమయ్యే రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తారు అని, ప్రతి శాఖ చుట్టూ 50 కి.మీ. పరిధిలోని ప్రాపర్టీల కు అందుబాటులో ఉంటాయి అన్నారు. ఈ విస్తరణ, తెలంగాణలో హౌసింగ్ ఫైనాన్స్ ను మరింత అందుబాటులోకి తీసుకురావాలన్న పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది అన్నారు. భారత దేశంలో బ్యాంకింగ్ రంగం పటిష్టంగా ఉందని, తెలంగాణ రైసింగ్ స్టేట్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 2047 వరకు విజన్ పెట్టుకున్నారని, ఈ రాష్ట్రంలో ప్రతి వ్యాపారవేత్తలకు మంచి ప్రోత్సహాలు ఉంటాయి అన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పల్లె వినయ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ జన సమితి





**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 16:** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం గారి పిలుపు మేరకు సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలనీ మేమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ గౌడ్ హజరై మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో దాదాపు 1200 మందికి పైగా బలిధానాలు చేసుకొన్నారు. కానీ నేటి వరకు ఇంకా కొంత మందికి ఆర్ధిక సహాయం కూడా అందలేదు. అదే విధంగా ఎంతోమంది అంగ వైకల్యంతో ఇబ్బందులకు గురి అయినారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారులను గుర్తింపు కొరకు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, ఇంటి కోసం ఇంటిస్థలం ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలలో ఉద్యమకారుల వాటాను కల్పించాలనీ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ తో సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి మరియు జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ గారికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శులు ధారా సత్యం, కె.వి.రంగారెడ్డి , జిల్లా నాయకులు సామ నిరంజన్ తెలంగాణ యువజన సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ కొత్త రవి, జిల్లా కార్యదర్శి వినీల్ గుప్తా, నాయకులు శ్రీనివాస్ రెడ్డి , రాములు, ఎల్లంజీ,మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓఎస్ భవన్‌లో ఉద్యోగ సంఘ ఐక్యతకు నూతన ఉత్సాహం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఐక్యత, మరియు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టి జేఏసీ) చైర్మన్ మరియు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (TNGOs), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రవీప్రకాశ్, హైదరాబాద్ నాంపల్లి లోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎంహెచ్ఎస్ క్యాంపస్‌కి) చెందిన నూతనంగా ఎన్నికైన టీఎన్‌జీఓఎస్ యూనియన్ సభ్యులను సన్మానించేందుకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా రవీప్రకాశ్ నూతన సభ్యులను అభినందిస్తూ మాట్లాడుతూ ం "తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ స్థాపన మూల ఉద్దేశం ఉద్యోగుల హక్కులను పరిరక్షించడం, ప్రతి ఉద్యోగికి సమగ్ర న్యాయం చేకూర్చే విధంగా ఐక్యతతో ముందుకు సాగడమే ఒక సంఘంగా మనం ఎప్పటికీ ప్రభుత్వంతో సవ్యమైన పద్ధతిలో చర్చలు జరుపుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా నైతికత, చిత్తశుద్ధి, ఐక్యతతో ముందుకెళ్లాలి" అన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధికారుల సంఘం కేంద్ర సంఘం / జిల్లా యూనియన్ నేతలు, సభ్యులు, కార్యవర్గ సభ్యులు హాజరై నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబాల నారాయణ గౌడ్ గారి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన బిసి కుల సంఘాలు, గౌడ సంఘాలు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:** మా ప్రియ మిత్రులు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు. నిరంతర పోరాట యోధుడు, మంచి వ్యాసకర్త అంబాల నారాయణ గౌడ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి, బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాల్ రాజ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్. దుర్గయ్య గౌడ్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య, గౌడ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఐలీ వెంకన్న గౌడ్, సమన్వయ కమిటీ వర్కింగ్ చైర్మెన్, ఎల్లకట్టే, విజయ్ కుమార్ గౌడ్,బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ టి. పి పి సి , ప్రధాన కార్యదర్శి బాల గొని వెంకటేష్ గౌడ్, ఆయిలేషూ గౌడ్,నరేశ్ తదితరులు ,కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది,,

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ వి. హనుమంతరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:** సోమవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ వి హనుమంతరావు పుట్టిన రోజు సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వారికి కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జాకి, సందీప్, బిండియా, అనుష, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు ధర్నాలు చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు

- ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి ఇంటి ముందు ధర్నా చేయండి
- మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:** బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు ధర్నాలు చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి ఇంటి ముందు ధర్నా చేయండి హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రం నుండి ఒక్క రూపాయి తేకుండా హైదరాబాద్ అభివృధి కి అడ్డుపడుతున్నారు జీహెచ్ఎంసీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు అన్ని చర్యలు తీసుకుంటున్నాం ఎన్నికల ముందు ఇటువంటి రాజకీయాలు చేయడం కంటే ముందు కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయండి మేము కూడా వస్తాం మనమంతా కలిసి హైదరాబాద్ అభివృద్ధికి నిధులు తీసుకుద్దాం హైదరాబాద్ నగర అభివృద్ధిలో రాజకీయాలు వద్దు.. నగర అభివృద్ధి మా బాధ్యత కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కిషన్ రెడ్డి గారి మీద ఒత్తిడి తీసుకురండి



అంబర్ పేట లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ వి. హనుమంతరావు జన్మదిన వేడుకలు ..

వి.హనుమంతరావు గారి జన్మదినం పురస్కరించుకొని అంబర్పేటలోని ఆయన నివాసం నివాసం వద్ద ఏర్పాటు చేసి వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హనుమంతరావు తో కలిసి జీహెచ్ఎంసీ కార్మికులు , విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, ఎమ్మెల్యే దానం నాగేందర్ , వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలన్నారు.

ఆయన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ పారిశుధ్య కార్మికులతో సహపంక్తి భోజనం చేస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలను బలహీన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిమానాన్ని చూపెడుతున్నాం మా ప్రభుత్వం మరోసారి బలహీన వర్గాల అంశంపై చాలా స్పష్టంగా ఉంది

బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లు వారి సంక్షేమం పై మా ప్రభుత్వం కట్టుబడి ఉంది

బలహీన వర్గాలకు ఏదైనా న్యాయం జరిగింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగింది

అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న వారు బలహీన వర్గాల గురించి మాట్లాడితే అవివేకం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది..

మా నాయకుడు రాహుల్ గాంధీ గారి సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధికి వారి సంక్షేమానికి రాజకీయ విద్యా, ఉపాధి కల్పనల లో తీసుకుంటుంది..

హైదరాబాద్ వెలుతురు జూన్ 16:



https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

# 11ఏండ్ల పాలనలో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ జీ ఎన్నో అద్భుతాలు సాధించారు: బొడిగ అశోక్ గౌడ్

**చండూరు వెలుతురు జూన్ 16:**
ప్రధానమంత్రి గా నరేంద్ర మోదీ జీ 11ఏండ్లు పూర్తైన సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ జీ పదకొండు సంవత్సరాలుగా దేశ పధాన సేవకునిగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారని, దేశవ్యాప్తంగా 81 కోట్లకు పైగా లబ్ది దారులకు ఉచితరేషన్, 4కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 54,917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, 3.96లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్ లో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం, కొవిడ్ సమయంలో ఉచితంగా ప్రాణాలు కాపాడే వ్యాక్సిన్, దేశ రక్షణ కోసం అనేక నిధులు కేటాయించిన ఘనత నరేంద్ర మోదీ జీ దేనని ఆయన సేవలు కొనియాడారు. విద్య ఉపాధి కల్పనే కాకుండా వక్స్ సవరణ బిల్లు, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, ఆర్టికల్ 370రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్య



రామమందిర నిర్మాణం ఇలా ఎన్నో అద్భుతాలు, అసాధ్యాలను సుసాధ్యం చేశారని ఆయనను దేశవ్యాప్తంగా ప్రజలు యుగపురుషుగా కీర్తిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రుమూకలను చిత్తుచేసి ప్రపంచ దేశాలలో మోదీ జీ చెరగని ముద్ర వేసుకున్నారని, మోదీ ఉంటే ఏదైనా సాధ్యమే అని దేశ ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, రానున్న రోజుల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, కారింగు విజయ్, కోమటి ఓంకారం, పులకరం నాగరాజు, మంచుకొండ సాగర్, రావిరాల ఓంకారం, రాంశెట్టి, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, కారింగు రాజు, యువమోర్చ నాయకులు భూతరాజు రామకృష్ణ, బోయపల్లి కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ధన్యవాదాలు



**మునుగోడు వెలుతురు జూన్ 16:**
మునుగోడు పట్టణానికి చెందిన గంజి నరసమ్మ కు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం రోజున శంకుస్థాపన చేయడం జరిగింది నరసమ్మ కు గతంలో అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నప్పుడు ఎమ్మెల్యే గారు 50,000 ఆర్థిక సాయం చేసి ఆపరేషన్ చేయించారు ఇల్లు కూడా ఇస్తానని అప్పుడు హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి రుణపడి ఉంటామని నరసమ్మ వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## 11 సంవత్సరాల మోడీ పాలన గుర్తు చేసుకుంటూ సంకల్ప సభ కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 16**



మండల కేంద్రంలో ఉదయం 11:30 నిమిషాలకు జి ఆర్ ఎం ఫంక్షన్ హాల్ శివాలయం దగ్గర బిజెపి మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ 11 సంవత్సరాల మోడీ పాలన గుర్తు చేసుకుంటూ సంకల్ప సభ నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి హాజరు కాబోతున్నారు. కావున అందరూ రావాల్సిందిగా కోరుచున్నాము.

## రామన్నపేటలో విద్యా వ్యాపారం చేసే పాఠశాలలపై చర్య తీసుకోవాలి

- పాఠశాలలో పుస్తకాల విక్రయాన్ని నియంత్రించాలి
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్, విద్యాధికారికి వినతి పత్రం




**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 16**
మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విద్యాసామాగ్రి విక్రయిస్తున్న పాఠశాలలను,విద్యాధికారులు సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ మరియు మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పాఠశాలల్లోనే విద్యాసామాగ్రిని అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తూ విచ్చలవిడిగా,తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలలను జిల్లా విద్యాధికారి పరిశీలించి సీజ్ చేయాలని అన్నారు. కనీస ప్రమాణాలు లేకున్నా, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా పాఠశాలల ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయని, కనీస విద్యార్హతలు లేని ఉపాధ్యాయులతో బోధన చేపిస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న స్థానిక మండల అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నారని మండలంలో ఫీజు రెగ్యులేటింగ్ కమిటీని నియమించి ఫీజులను నిర్ణయించాలని విద్యా వ్యాపారం చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పట్లచెరువు గాయత్రి, పిట్టల నవీన్ కుమార్, ఇటికాల ఉదయ్ కుమార్, చందన, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయి క్రీడా పోటీలు

- రామన్నపేట ఎం.ఈ.వో. గవ్వ జ్యోతి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 16**



క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు క్రీడా పరీక్షలు (క్రీడా పోటీలు )నిర్వహిస్తుందని అందులో భాగంగా రామన్నపేట మండల స్థాయిలో, ఈ నెల 18 న. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నామని మండల విద్యాధికారిణి గవ్వ జ్యోతి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి తేదీ: 01-09-2016 నుండి తేదీ: 31-08-2017 మధ్యలో జన్మించినవారై ఉండాలని, మరియు ఇ పోటీలలో పాల్గొనడానికి ముందుగా ఎం ఈ ఓ ఆఫీస్ రామన్నపేట నందు ఆన్లైన్లో 17.06.2025 సాయంత్రం లోగ అప్లై చేసుకోవాలి.ఈ క్రింద తెలిపిన క్రీడలలో పోటీలు,నిర్వహించబడుతాయని గవ్వ జ్యోతి తెలిపారు.30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్,స్టాండింగ్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, షటిల్ రన్, మెడిసిన్, బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అండ్ మెడికల్ టెస్ట్ నిర్వహించబడునని తెలిపారు. 18న ఉదయం 9.30 గం. లకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యారులు సకాలంలో హాజరు కావాలని గవ్వ జ్యోతి కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం, ఉంటుందనిన్నారు.

## వెల్లంకి గ్రామంలో నర్సరీ పరిశీలించిన జిల్లా పరిషత్ కార్యనిర్వారణాధికారి ఎన్. శోభారాణి, ఎంపీడీవో యాకబ్ నాయక్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 16:**
మండలం వెల్లంకి గ్రామంలో హరితహారం నర్సరీ నీ పరిశీలించిన గౌరవ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్.శోభారాణి మరియు స్థానిక ఎంపీడీవో,యాకుబ్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

- తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16**
జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పి.జి.టి. (బోటనీ) పోస్టును గంటల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పి.జి. కలిగి ఉండి బి.ఈడి.లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా విద్యార్హత పత్రాలతో ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులకు ఈ నెల 20వ తేదీన ఆదర్శ పాఠశాలలో డెమో ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9949015156 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రామన్నపేట మండల ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

- అధ్వాన స్థితిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగుపరచాలి
- సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వాసుపత్రి పరిశీలన



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 16**
మండలం పరిసర ప్రాంతాల్లో వేలాది మందికి 50 ఏండ్ల నుండి వైద్య సౌకర్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రభుత్వ



యంత్రాంగం, వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల నాయకత్వంతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేసి సర్వే నిర్వహించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం కట్టిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతూ ప్రమాదకరంగా మారి పెచ్చులు రోగుల మీద పడుతున్నాయి. ఆసుపత్రి పరిసరాల చుట్టూ కాలుష్యం, మురికి నీరు పేరుకుపోయి రోగులు మరింత రోగాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొన్నది. 22 మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో కేవలం నలుగురు రెగ్యులర్ డాక్టర్లు మాత్రమే ఉండడంతో రోజుకు 400 మంది పేదలు వైద్యం అందక అనేక అవస్థలు పడుతూ దూరప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. కనీసం మంచినీటి సౌకర్యం లేక మెరుగైన శాస్త్ర సాంకేతిక వైద్య పరికరాల సౌకర్యం లేక చిన్న రోగం వచ్చిన ప్రైవేటు ఆసుపత్రికి పోయే పరిస్థితి నెలకొన్నది. గత కాలంలో రోజుకు 10 ప్రసవాలు అయ్యే పరిస్థితి నుండి నేడు నెలకు 10 ప్రసవాలు మాత్రమే అయ్యే పరిస్థితి దాపురించిందని దీనికి ప్రభుత్వం యంత్రాంగం, వైద్యాధికారులే బాధ్యత వహించాలని వెంటనే జిల్లా కలెక్టర్ సందర్శించి వంద పడకల హాస్పిటల్ నూతన భవనానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని వెంటనే, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శాఖా కార్యదర్శులు,పులిబిక్షం,కూనూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ, పండుగ రాజమల్లు, పొట్లచెరువు నాగయ్య,తుర్కపల్లి నరేష్, గట్టు జ్యోతిబసు,గుణగంటి మల్లేశం,గట్టు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16**
ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ, అధికారులతో కలిసి ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శాలలు, ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం "ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, జిల్లాలో నిర్వహించే యోగా దినోత్సవంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ వైద్యాధికారి డా. పద్మజ, వైద్యాధికారులు, డా. మేఘన, ప్రోగ్రాం అధికారి కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వి.హనుమంత్ రావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీసీ కుల సంఘాలు, గౌడ సంఘాలు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:**
సోమవారం రోజున బీసీల పితామహుడు, అభినవ పూలే, బహుజన నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యులు, ఓబిసి పార్లమెంట్ కమిటీ చైర్మన్ వి. హనుమంత్ రావు గారి, పుట్టిన రోజు సందర్భంగా, వారి నివాసం వద్ద పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన, బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాల్ రాజ్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు, కుందారం, గణేష్ చారి, రిటైడ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు గారు,గౌడ సంఘాల సమన్వ కమిటీ కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య అధ్యక్షుడు ఎస్ దుర్గయ్య గౌడ్ సమన్వయ కమిటీ వర్కింగ్ చైర్మెన్ ఎల్లకట్టే విజయ్ కుమార్ గౌడ్, బిసి జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం కార్య నిర్వహణ అదక్షులు, శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాల గౌని వెంకటేష్ గౌడ్, ఐలేన్ గౌడ్, తదితరులు కలసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## ది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ మరియు నియమావళి

**ఎన్నికల కార్యక్రమము:**

**నామినేషన్ పత్రాలు ఇచ్చుట :**
తేది 21. 06.2025 శనివారం రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు

**నామినేషన్ స్వీకరణ:**
తేదీ 21.06.2025 శనివారం రోజున మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1గంటల వరకు

**నామినేషన్ల పరిశీలన:**
21. 06.2025 శనివారం రోజున మధ్యాహ్నం 1.30 గంటల నుండి 2 గంటల వరకు

**నామినేషన్ల ఉపసంహారణ:**
21.06.2025 శనివారం రోజున సాయంత్రం 4 గంటల నుండి 4.30 గంటల వరకు తదుపరి అభ్యర్థుల ఫైనల్ జాబితా

**పోలింగ్ తేదీ :**
20.07.2025 ఆదివారం రోజున ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు
పై అన్ని కార్యక్రమాలు నిర్వహించు స్థలము : రామకృష్ణ వెంచర్స్ భూపాలపల్లి

**ఎన్నికల నియమావళి:**
1. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించబడును
2. నామినేషన్ వేసే అభ్యర్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డ్రగ్ లైసెన్స్ (Form 20,21, Form 20B,21B ఏదైనా) ఉండి ప్రొప్రైటర్ గా గాని పార్టనర్ గా గాని పేరు కలిగి ఉండవలెను. 36 నెలలు పూర్తి కావలయును. ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకొని ఉండవలెను. డ్రగ్ లైసెన్స్ వ్యాలిడిటీలో ఉండవలెను. ఒక అభ్యర్థి పేరున ఏదైనా ఒక పోస్ట్ మాత్రమే నామినేషన్ స్వీకరించబడును.
3. అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పేపర్స్ కొరకు రూ. ---/- నామినేషన్ ఫీజుగా చెల్లించి రసీదు పొంది నామినేషన్ పేపర్స్ తీసుకొనవలెను. ఇట్టి నామినేషన్ ఫీజు తిరిగి ఇవ్వబడదు.
4. నామినేషన్ పేపర్స్ పొందే అభ్యర్థులు పైన పేర్కొన్న నియమ నిబంధనలు మరియు జిల్లా అసోసియేషన్ తీర్మాన నిబంధనలు పాటించవలెను. నిబంధనలు పాటించిన అభ్యర్థులకు మాత్రమే నామినేషన్ పత్రాలు ఇవ్వబడును మరియు స్వీకరించబడును
5. ఎన్నికల అధికారి మరియు నామినేషన్ స్వీకరించువారు శ్రీ ఎ.మృత్యుంజయ రెడ్డి గారు, సెల్: 9849096971 మరియు వీరి సిబ్బంది, టీటీసీడీఏ పరిశీలకులు

## ఆపరేషన్ కాగర్ పేరిట అడవుల్లో కొనసాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలి.

- శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల




**వెలుతురు న్యూస్ , అమ్రాబాద్ జూన్16:**
జూన్ 17న ధర్నా చౌక్, ఇందిరా పార్క్ హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా ను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పౌరహక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు, జక్క బాలయ్య, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం కమిటీ సభ్యులు బియ్యని వెంకటేష్, కులనిర్మూలనా పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ముద్దు నూరి లక్ష్మీనారాయణలు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణచివేసే పనిని ప్రారంభించారని గత 17 నెలల్లో 540 మందిని చంపేశారని ఇందులో మూడవ వంతుకు పైగా అమాయక ఆదివాసి గిరిజనులే ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని అక్కడి ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పోరేటర్లకు ధారాదత్తం చేయడమే లక్ష్యంగా ఈ హత్యాకాండను కొనసాగిస్తున్నారని వారు మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న అత్యాకాండను వెంటనే ఆపాలని ప్రారంభం నుండి ప్రజా సంఘాలు ప్రగతిశీల మేధావులు కోరుతున్న వినకుండా ఆపరేషన్ కగార్ ను కొనసాగించడం ఏంటని వారు ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో భేషరతుగా శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఈనెల జూన్ 17న ధర్నా చౌక్ ఇందిరా పార్క్ హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నామని దీనికి తెలంగాణ రాష్ట్ర అన్ని ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పెండింగ్ డిఏ లను వెంటనే ప్రకటించాలి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**తూప్రాన్ వెలుతురు జూన్ 16:**
తూప్రాన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని పెండింగ్ డీ ఏ అను వెంటనే ప్రకటించాలని, డి ఏ బకాయిలను ఒకే విడతలో ఇవ్వాలని , ఎన్నికల హామీలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయడం, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలి, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ ,రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ ,రంగారెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలు స్వప్న శ్రీ, ఉమాదేవి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను చందర్, సంతోష్, చక్రవర్తి,కొలవేణు ,సంజీవ్, శేఖర్ కొండల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు



సోమవారం రోజున కేటీఆర్ గారిని ఈ కార్ రేస్ ఏసీబీ విచారణ సందర్భంగా కేటీఆర్ కు మద్దతుగా తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ బంజారాహిల్స్ ఏసీపీ ఏసీబీ ఆఫీస్ దగ్గర అరెస్టు చేసినన్నారు బోడబండ పీఎస్ తీసుకుపోతున్న దృశ్యం
హైదరాబాద్ వెలుతురు జూన్ 16:

## జాయినింగ్ ఆర్డర్ కోసం 20వేలు డిమాండ్

- ఎసిబికి చిక్కిన ములుగు డిఇవో




**ములుగు,జూన్16( వెలుతురు):**
జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దాడు చేసింది. ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి జాయినింగ్ ఆర్డర్ కోసం డీఈఓ కార్యాలయంలో 20 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు. ఈ సమయంలో డీఈఓ పాణిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ లు బాధితుడి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనితో ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రస్తుతం ములుగు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డీఈఓ కార్యాలయంలో లంచం వంటి వ్యవహారాలు వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది.

## విహాన్ ని అభినందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 16:**
యువ అంతర్జాతీయ పర్వతారోహకుడు జాటోత్ విహాన్ రామ్ (8 సం? గౌరవ రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం లోని సిద్దిపేట జిల్లా హనుమ తండా నుండి కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం తెలంగాణ రాష్ట్రనికి ఎంతో గర్వకారణమని,విహాన్ రామ్ మరిన్ని అంతర్జాతీయ పర్వతాలను అధిరోహించి రాష్టానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.





# భక్తుల పాలిట కొంగు బంగారం, శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి

### ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవాలయము...

**దేవాలయ వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలు ఈనెల 18న**



**తిమ్మాపూర్ వెలుతురు జూన్ 16:**
తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరార్జిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హెూమం, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.





## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు వాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె. కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్డు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కెటిఆర్‌పై కేసులు

- కెటిఆర్ ఓ వ్యక్తి కాదు...ప్రజల పక్షాన శక్తి
- 18 నెలల్లో 14 కేసులు పెట్టిన ఘనత రేవంత్‌ది
- కెటిఆర్‌పై కేసులపై మండిపడ్డ హరీష్ రావు
- స్వల్ప అస్వస్థతో ఆసుపత్రిలో చేరిన హరీష్

**హైదరాబాద్,జూన్16( వెలుతురు):**
రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని ఆరోపించారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన నిన్ను ఏం చేయాలి రేవంత్ రెడ్డి అని నిలదీశారు. కేటీఆర్ ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా.. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే తన శక్తియుక్తులను ఉపయోగించి హైదరాబాద్‌కు ఫార్ములా–ఈ రేసును తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఏ రాష్ట్రం కూడా అందాల పోటీలు నిర్వహించమని తేల్చిచెబితే.. తెలంగాణలో నిర్వహించి ఈ దేశ పరువు, రాష్ట్ర పరువు తీశాడని విమర్శించారు. అందరూ కావాలన్న ఈ కార్ రేసింగ్‌ను తెచ్చి రాష్ట్ర గౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. ఎవరూ ముందుకు రాని అందాల పోటీలు నిర్వహించి పరువు తీసింది రేవంత్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి కాబట్టి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో తుమ్మినా, దగ్గినా కేసులు పెడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కమిషన్లను ఎత్తిచూపితే కేసులు, లఘుచర్ల రైతులకు బేడీలేస్తే కేసులు, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని.. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల అండ ఉన్న కేటీఆర్‌ని ముట్టుకుంటే భస్మం అయిపోతారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.



ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# బండిపై ఎన్నికల కేసు కొట్టివేత



**హైదరాబాద్,జూన్16( వెలుతురు):** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హైకోర్టు కొట్టివేసింది.

# విచారణకు వెళితే ఇంత హంగామానా?

- **ఎసిబి విచారణ ఆధారంగానే చర్యలు**
- **మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు**



**ఖమ్మం,జూన్16( వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఏసీబీ విచారణకు వెళ్లిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విచారణకు అంత హంగామా అవసరమా?. ఏసీబీ విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఉండదు. విచారణ తర్వాత నివేదికల ప్రకారమే చర్యలు ఉంటాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవు. పేదోళ్ల సొమ్ము అక్రమ దారి పట్టింది.. అందుకే విచారణ జరుగుతోంది. కేటీఆర్ ఏదో జరగబోతున్నట్టుగా హల్‌చల్ చేస్తున్నారు. ఏసీబీ విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఉండదు. విచారణ తర్వాత నివేదికల ప్రకారమే చర్యలు ఉంటాయి. కాళేశ్వరం, ఫార్ములా రేసుపై ఏసీబీ విచారణపై నివేదికల ఆధారంగానే చర్యలుంటాయి. దీనిపై బీఆర్ఎస్ నేతలకు అంత హంగామా అవసరమా అనని ప్రశ్నించారు. త్వరలోనే తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ఉంటాయి. బీసీ రిజర్వేషన్‌లకు కట్టబడి ఉన్నాం. పెంచిన రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవరూ బాధపడొద్దు. ఏడాదిన్నర కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కాళేశ్వరం అవినీతి జగమెరిగిన సత్యం

- **తప్పు చేస్తే కేసులు ఎదుర్కోవాల్సిందే**
- **మెదక్ ఎంపి రఘునందన్ రావు**



**సిద్దిపేట,జూన్16( వెలుతురు):** తప్పుచేసిన వారు ఎవరైనా ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా కేసులు ఎదుర్కొవాల్సిందే.. శిక్ష అనుభవించాల్సిం దేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీహెచ్‌ఆర్ నగర్‌లో హాస్టల్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. విచారణ నిజాయితీగా జరగాలని కోరారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందనేది అందరూ చెబుతున్న మాట అని చెప్పారు ఎంపీ రఘునందన్‌రావు. కాళేశ్వరం అవినీతికి గత ముఖ్యమంత్రి కేసీఆర్, గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులు, అధికారులు బాధ్యత వహించాలని, విచారణ త్వరగా పూర్తి చేయాలని ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. 18 నెలలుగా కాళేశ్వరం విచారణ కమిషన్ సమయాన్ని రేవంత్ ప్రభుత్వం రెండేసి నెలలుగా పెంచుకుంటూ పోవడంతో ప్రజల్లో కక్ష సాధింపు చర్యలనే అనుమానం కలుగుతోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో ఎదుగుతున్న బీజేపీని కనపడనీయకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఎంపీ రఘునందన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, కవితలది ఇంటి సమస్య, పైసల పంచాయితీ, రాజకీయ వారసత్వ పంచాయితీ అని ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. కవిత ఏం మాట్లాడుతుందో ఆమెకే తెల్వదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు తాము అధిక ప్రాధాన్యం ఇస్తామని.. పోటీ చేసే వారిని తప్పకుండా గెలిపించుకుంటామని ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి వర్గంలో నూటికి 80 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు పోవాలని కోరారు. బీసీల పక్షాన బరాబర్ బీజేపీ ప్రశ్నిస్తోందని అన్నారు. బీసీ రిజర్వేషన్లు కోసం కోట్లాడుతామని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# సివిల్ దుస్తుల్లో అధికారిక విధులు

- **దీనిని అంగీకరించలేమన్న సుప్రీం**



**న్యూఢిల్లీ,జూన్16( వెలుతురు):** సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్షాలను ధ్వంసం చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు ఇలావున్నాయి. 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జాతీయ మిషన్ ప్రారంభించాలి"

- డా. బండి సాయన్న, అధ్యక్షులు, స్కోప్ సంస్థ.

- **"స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)" గత సంవత్సరంలో 461 మంది బాల కార్మికులను రక్షించింది.**
- **భారతదేశంలో అతిపెద్ద బాల హక్కుల పౌర సమాఖ్య అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి)తో భాగస్వామ్యంగా, స్కోప్ జిల్లాల్లో బాల కార్మిక నిర్మూలన ఉద్యమానికి నాయకత్వం వహిస్తోంది.**
- **తగిన నిధులతో కూడిన జాతీయ స్థాయి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మిషన్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.**
- **18 ఏళ్ల వరకు ఉచిత, తప్పనిసరి విద్య, రక్షిత బాలల పునరావాస నిధి ఏర్పాటు అవసరమని పునరుద్ఘాటన చేశారు.**





రవికాంత్, జాతీయ కన్వీనర్, జె. ఆర్. సి



డాక్టర్ బండి సాయన్న, అధ్యక్షులు, స్కోప్ సంస్థ




**సంగారెడ్డి వెలుతురు జూన్ 16:** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం పని చేస్తున్న స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ, జిల్లా పరిపాలన వ్యవస్థలు, పౌర సమాజాల మధ్య పెరిగిన అవగాహన, సమన్వయం వల్ల ఈ జిల్లాలు త్వరలోనే బాల కార్మికుల నుండి విముక్తమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా యంత్రాంగం సహకారంతో గత సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడి, 461 మంది బాల కార్మికులను వేదనాత్మక పరిస్థితుల నుండి రక్షించగలిగినట్లు సంస్థ తెలిపింది. జిల్లాల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడగా, ప్రజలు బాల కార్మికతను పూర్తిగా నిర్మూలించాలన్న తాపత్రయంతో ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నాడు మొత్తం 22 మంది పిల్లలు రక్షించబడ్డారు.

**ఈ సందర్భంగా సంస్థ పునరుద్ఘాటించిన అంశాలు:**

- జాతీయ స్థాయిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మిషన్ ప్రారంభించాలి.
- ప్రతి జిల్లాలో చైల్డ్ లేబర్ టాస్క్ ఫోర్సులు ఏర్పాటు చేయాలి.
- 18 ఏళ్ల వరకు ఉచిత, తప్పనిసరి విద్య అందించాలి.
- పునరావాస నిధి ఏర్పాటు చేయాలి.

స్కోప్ సంస్థ, భారతదేశపు అతిపెద్ద బాలల రక్షణ పౌర సమాఖ్య అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి) కు భాగస్వామిగా పనిచేస్తోంది. 418 జిల్లాల్లో 250 పైగా భాగస్వామ్య సంస్థలతో కలిసి, జె . ఆర్. సి బాల కార్మికత, బాల్యవివాహాలు, బాల లైంగిక దుర్వినియోగం, బాలుల అక్రమ రవాణా వంటి సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తోంది. 'యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్' అనే చట్టపరమైన కార్యక్రమం ద్వారా, గత రెండు సంవత్సరాల్లో 85,000 మందికి పైగా బాల కార్మికులను రక్షించి, 54,000 కేసులకు పైగా న్యాయచర్యలు ప్రారంభించాయి.

డా. బండి సాయన్న , స్కోప్ సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ, "భారతదేశం బాల కార్మిక నిర్మూలనలో ఇతర దేశాల కంటే మెరుగైన ప్రదర్శన చేస్తోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాల చురుకైన పాత్ర వల్ల సాధ్యమైంది" అని చెప్పారు. పునరావాసం, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే బాల కార్మికతను పూర్తిగా నిర్మూలించగలమన్నారు.

**అలాగే, ఆయన సూచించిన ప్రధాన విధాన మార్పులు ఇవే:**

- ప్రభుత్వ నిర్ణయాత్మక విధానాల్లో బాల కార్మికతపై కచ్చితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.
- ఉచిత, తప్పనిసరి విద్యను 18 ఏళ్ల వరకు విస్తరించాలి.
- బాల కార్మికుల పునరావాస నిధి ఏర్పాటు చేయాలి.
- ప్రమాదకర వృత్తుల జాబితాను విస్తరించాలి.
- ప్రత్యేక రాష్ట్ర విధానాలకు అవకాశం ఇవ్వాలి.
- ఎస్ . డి. జి లక్ష్యం 8.7 గడువును 2030 వరకు పొడిగించాలి.
- నేరస్తులపై వేగవంతమైన మరియు కఠినమైన చర్యలు తీసుకోవాలి.

**రవికాంత్ , జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ సమన్వయకర్త మాట్లాడుతూ:**

"భారతదేశం ఐ . ఎల్. ఓ. కన్వెన్షన్ 182కి సంతకం చేసింది. ఇది బాల కార్మికత అత్యంత తీవ్రమైన రూపాలను నిర్మూలించాలన్న ప్రపంచ సంకల్పానికి చిహ్నం. భారత్ దీనిలో సానుకూలమైన పురోగతిని కనబరుస్తోంది" అన్నారు.

అతను మరింతగా వివరిస్తూ, "వికసిత భారతదేశాన్ని నిర్మించాలంటే, బాల కార్మికులేని సరఫరా వ్యవస్థ, నైపుణ్యాభివృద్ధి, విద్యావంతులైన బాధ్యతాయుత పౌరుల పెంపకం అవసరం.

**అందుకోసం:**

బాల కార్మికతపై సున్నా సహన విధానం.
చట్టవ్యవస్థను బలోపేతం చేయడం.
ప్రత్యేక పునరావాస నిధి ఏర్పాటు.
స్వయంపరంగా నిలబడేలా రక్షించబడిన పిల్లల పునరావాస విధానం రూపొందించడం అవసరం" అని అన్నారు.

# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం
# 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్లోని రాజేంద్రనగర్లో గల ప్రొ? జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేద రేషన్కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు



కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని, ఆత్మ చైర్మన్ మురళి, సంచాలకులు కుమార్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు, అభ్యుదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుతురు

జనరల్ వార్తలు

https://epaper.velthuru.com


## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

- ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ
- విచారణ వాయిదా వేసిన కోర్టు




**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

- విచారణ చేపట్టిన అధికారులు





**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో పైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

## జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

- సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు

**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఎ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

## ఇక స్థానిక పోరు..




**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. తాజాగా మంత్రి పొంగులేటి ఎన్నికల షెడ్యూలుపై కీలక అప్డేట్ ఇచ్చారు. జూన్ నెలాఖరులోగా నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణ తేదీపై స్పష్టత వస్తుందన్నారు. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. మంత్రుల వరుస ప్రకటనలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. క్షేత్రస్థాయిలో రాజకీయ నాయకులు, ఆశావహులలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీలు కూడా ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలుపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు.జూన్ నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని ప్రకటించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయాని.. ఆ తర్వాత సర్పంచ్ (గ్రామ పంచాయతీ), మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితా తయారీ పనులను పూర్తి చేసిందన్నారు. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను కూడా సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి స్థానిక సంస్థల ఎన్నికలు ఇవి. గత ఏడాదే ఎన్నికలు నిర్వహించాలనుకున్నా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ ఎన్నికలను ఇప్పుడు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల అమలు చేసిన రైతు భరోసా, మహాలక్ష్మి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి పొందాలని చూస్తోంది.

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశంగా చూస్తోంది. గ్రామస్థాయిలో తమ కార్యకర్తలను, నాయకులను క్రియాశీలం చేసేందుకు ఈ ఎన్నికలను వినియోగించుకోవాలని యోచిస్తోంది. బీజేపీ కూడా లోక్‌సభ ఎన్నికల విజయం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో తమ ఉనికిని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తోంది.మంత్రుల ప్రకటనల నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత రాజుకోనుంది. అన్ని పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దృష్టి సారించనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో పాగా వేసి ఓటరు దేవుళ్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జూన్ 2025 చివరి నాటికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మొదటగా MPTC, ZPTC ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. జూలై లేదా ఆగస్టు 2025లో ఎన్నికలు జరగవచ్చు. పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు, మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాజకీయ పార్టీల వ్యూహాలుదకాంగ్రెస్: అధికార పార్టీగా, గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టు బలోపేతం చేసుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, భూభారతి వంటి పథకాలపై దృష్టి సారించింది. BRS: ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ గత ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు కసరత్తు చేస్తోంది .బీజేపీ: రాష్ట్రంలో తమ ఉనికిని పెంచేందుకు ఈ ఎన్నికలను కీలక అవకాశంగా భావిస్తోంది. రిజర్వేషన్‌పై చర్చ బీసీ రిజర్వేషన్‌ను 42%కి పెంచాలనే ప్రతిపాదనపై చర్చ జరుగుతోంది. రాష్ట్ర బీసీ కమిషన్ దీనిపై నివేదిక సిద్ధం చేస్తున్నప్పటికీ, బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఈ ప్రతిపాదనపై విమర్శలు వ్యక్తం చేశారు. ఈ అంశం ఎన్నికల సన్నాహాల్లో ముఖ్యమైన సవాలుగా మారింది.

## జూబ్లీ బై పోల్ కోసం పార్టీల కసరత్తు




**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి వరకూ సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే, తిరిగి ఆ కుటుంబంలోని వ్యక్తులకే ఎమ్మెల్యే సీటు కేటాయించడంతోపాటు, మిగతా పార్టీలు కూడా పోటీకి దూరంగా ఉండేవి. కానీ తాజా రాజకీయాల్లో అటువంటి ఆనవాయితీకి చెక్ పెట్టేశాయి ప్రధానపార్టీలు. ఈ క్రమంలో 6 నెలల్లోపే జూబ్లిహల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. సిట్టింగ్ సీటును తిరిగి దక్కించుకునే వ్యూహంతో బీఆర్ఎస్ , ఈసారైనా సత్తా చాటేందుకు అధికార కాంగ్రెస్, తామేం తక్కువ కాదంటూ బిజెపి.. ఇలా మూడు పార్టీలు టార్గెట్ జూబ్లీహిల్స్ అంటూ ఇప్పటి నుండే ఎమ్మెల్యే అభ్యర్థుల వేటలో బిజీగా ఉన్నాయి.బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ స్థానంలో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మాత్రమే విజయం సాధించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లిహిల్స్ సీటు వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ఉంది. 2014లో టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గోపీనాథ్, ఆ తరువాత బీఆర్ఎస్ లో చేరడం 2018, 2023 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు, ఇన్నాళ్లు పార్టీకి నమ్మిన బంటులా ఉన్నారు. మాగంటి గోపీనాథ్ కు కేసీఆర్ కుటుంబంతో మంచి సాన్నిహిత్యం ఉంది. ఇటీవల గోపీనాథ్ పార్థీవదేహం వద్ద కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారంటే సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కష్టకాలంలో పార్టీని నమ్ముకోవడంతోపాటు, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా తన విధేయతను చాటుకున్న మాగంటి గోపీనాథ్ కుటుంబంలో ఆసక్తి ఉన్నవారికే ఎమ్మెల్యే సీటు కేటాయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఒకవేళ పోటీకి మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ఆసక్తి లేకపోతే, పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ లో మాగంటి కుటుంబమే బరిలోకి దిగుతుందా, లేక పిజేఆర్ వారసత్వం పోటీ ఇస్తుందా అనే ఆసక్తి నెలకొందిజూబ్లీహిల్స్ నియోజకర్గంపై కాంగ్రెస్ లెక్కలు మరోలా ఉన్నాయి. హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ కీలకమైన నియోజకవర్గం కావడంతో ఈసారి హస్తం జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పోటీచేశారు. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు గట్టి పోటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ లో మైనారిటి ఓట్లు అభ్యర్థుల గెలుపోటములు ప్రభావితం చేస్తాయి. ఈ క్రమంలో ఈసారి బైపోల్ ఎన్నికల్లోనూ అజారుద్దీన్ కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో అజార్ కు పోటీగా గట్టి లాబియింగ్ జరుగుతోంది. జూబ్లీహిల్స్ బరిలో నేనూ ఉన్నానంటూ పీజేఆర్ కూతరు విజయారెడ్డి సైతం ఇప్పటికే నియోజకవర్గం ప్రజలను ఆకట్టుకునేలా ప్రచారం మొదలుపెట్టారు. ఇలా అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠ కొనసాగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పుంజుకుంది. అదే జోరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ చూపించాలని కమలం నేతలు భావిస్తున్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీచేశారు. 25 వేల ఓట్లు సాధించి తామేం తక్కువ కాదంటూ నిరూపించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంధువైన దీపక్ రెడ్డి ప్రస్తుతం సికింద్రాబాద్ బిజెపి డివిజన్ ప్రెసిడెంట్ గా ఎంపికై పార్టీలో యాక్టివ్‌గా ఉన్నారు. జూబ్లీహిల్స్ బైపోల్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి దీపక్ రెడ్డిని నిలబెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ నిర్ణయం మారితే మరో ఇద్దరు మహిళా నేతలు బిజెపి నుండి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీపడుతున్నారు. గతంలో బిజెపి సీటు కోసం చివరి వరకూ ప్రయత్నం చేసి కీర్తిరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ డాక్టర్ పద్మ కూడా బిజెపి జూబ్లీహిల్స్ టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా బిజెపిలో త్రిముఖ పోటీ హీటు పుట్టిస్తోంది.

## తెలంగాణ టీడీపీకి కాలం కలిసొస్తుందా...

**హైదరబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తారా? ఇతర పార్టీల నుంచి నాయకులు చేరుతారా? ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి నేతలు తిరుగు ముఖం పడతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో చంద్రబాబు సంచలన అంశాలు బయటపెట్టారు. తెలుగుదేశం జాతీయ పార్టీగా అవతరించనుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లో తెలుగుదేశం పార్టీ ఉనికి చాటుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆశ కనిపిస్తోంది. తెలంగాణలో ఏర్పడిన రాజకీయ శూన్యతను తెలుగుదేశం పార్టీ భర్తీ చేస్తుందని వారంతా ఆశాభావంతో ఉన్నారు.1999 ఎన్నికల వరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఉండేది. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కూడా తెలుగుదేశం పార్టీ బలమైన ఉనికి చాటుకుంటూ వచ్చింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఏపీ కంటే తెలంగాణలోనే ఆ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేవి. తెలంగాణలో అణగారిన వర్గాలకు, బీసీలకు ఎన్టీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆ వర్గాల నుంచి నాయకత్వాన్ని కూడా తెప్పించింది ఎన్టీఆర్. దీంతో తెలంగాణలో టిడిపి బలమైన ముద్ర చాటుకోవడం వెనుక ఆ నేతల కృషి ఉంది. అయితే ఎప్పుడైతే తెలంగాణ సెంటిమెంట్ ప్రభావం ప్రారంభం అయ్యిందో.. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ క్రమేపి బలహీనపడుతూ వస్తోంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు దక్కించుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ కెసిఆర్ రాజకీయ దెబ్బకు టిడిపి పునాదులతో సహా కదిలిపోయింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కలిసి దారుణంగా దెబ్బతింది తెలుగుదేశం పార్టీ. 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. పక్కా రాజకీయ వ్యూహంతో ఏ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించకుండా సైలెంట్ అయింది. అదే కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ కు దారుణంగా దెబ్బతీసింది ఆ నిర్ణయం.తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన క్యాడర్ ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఆ పార్టీ కీలక నేతలంతా ఇతర పార్టీల వైపు వెళ్లారు. చివరకు ఇప్పుడు కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి సైతం టిడిపిలో యాక్టివ్ గా పని చేసిన వారే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉంటూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆయన ఏకంగా ఈ రాష్ట్రానికి సీఎం అయ్యారు. అయితే టిడిపి క్యాడర్ ఉన్న వారిని సమన్వయ పరిచే నాయకత్వం లేదు. 2023 ఎన్నికలకు ముందు బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి నాయకత్వ బాధ్యతలు తీసుకున్నారు. పార్టీకి ఒక ఊపు తెచ్చారు. అయితే ఇంతలో ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అధినేత చంద్రబాబును అవినీతి కేసుల్లో జైల్లో పెట్టింది. ఆ సమయంలో తెలంగాణకు ఎన్నికలు జరగడంతో పార్టీ పోటీ చేయడానికి ముందుకు రాలేదు.

ఈ నిర్ణయంతో విభేదించిన కాసాని జ్ఞానేశ్వర్ పార్టీకి రాజీనామా చేసి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ లో చేరారు. అయితే చంద్రబాబు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయంతో టిడిపి శ్రేణులు.. పరోక్షంగా కాంగ్రెస్ వైపు మళ్లాయి. అక్కడ రేవంత్ రూపంలో ఒకప్పటి టిడిపి నేత కనిపించడంతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాయి టిడిపి శ్రేణులు. తద్వారా ఒక్కప్పటి టిడిపి నేత రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. టిడిపిని దారుణంగా దెబ్బతీసిన కేసిఆర్ మాజీ అయ్యారు.అయితే తెలంగాణలో టిడిపి బలోపేతం కావడానికి ఓ మంచి అవకాశం వచ్చింది. ప్రస్తుతం అక్కడ టిడిపికి కేడర్ ఉంది. ఆపై బిజెపి సైతం ఉనికి చాటుకుంటూ వస్తోంది. ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం లేదు. టిడిపికి ఇప్పటికీ గ్రామస్థాయి క్యాడర్ ఉంది. ఒకవేళ బిజెపితో పొత్తు పెట్టుకుంటే.. రెండు పార్టీలు సమన్వయంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది. ఏపీలో టిడిపి అధికారంలో ఉంది. దీంతో తెలంగాణలో సెటిలర్స్ పై ప్రభావం చూపి.. క్షేత్రస్థాయిలో రెండు పార్టీలకు ఉన్న బలం పెంచుకుంటే మాత్రం.. 2028 ఎన్నికల్లో సూపర్ విక్టరీ కొట్టే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రణాళిక సిద్ధమవుతోంది. అందుకే చంద్రబాబు తెలంగాణలో సైతం పార్టీ బలోపేతం చేస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. చూడాలి ఎలాంటి పరిణామాలు జరుగుతాయో..

## ఏసీబీ ఎదుట హాజరైన కేటీఆర్



**హైదరాబాద్ జూన్16 ( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఆయనతోపాటు మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రామచందర్‌రావు కూడా విచారణకు హాజరయ్యారు. అంతకుముందు నందీనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫార్ములా వన్ విచారణకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ భేటీలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనాయకులతో భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన నుంచి నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ శ్రే ణులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. పోలీసుల తీరుపై ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## గంజాయి వినియోగిస్తే కేసులు నమోదు

**ఖమ్మం జూన్16 ( వెలుతురు):**
గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని సేవిస్తే కేసులు నమోదు చేస్తామని వైరా ఎస్పై రామారావు హెచ్చరించారు వైరా పోలీస్ స్టేషన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువతకు మత్తు పదార్థాల నిషేధంపై ఎస్పై రామారావు అవగాహన కల్పించారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటర్ డిగ్రీ బీటెక్ చదువుకున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి. మద్యం ను సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిస కావటం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు

## మరో ఏడాది పాటు ఆధార్ అప్ డేట్ ఫ్రీ




**ముంబై, జూన్16 ( వెలుతురు):**
భారతదేశంలో నివసించడానికి, ప్రజలు అనేక పత్రాలను కలిగి ఉండాలి. ఈ పత్రాల గురించి మాట్లాడుకుంటే, వాటిలో రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ వంటి పత్రాలు ఉన్నాయి. వీటన్నింటిలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డ్ ఉండాల్సిందే. ఈ ఆధార్ వల్ల ప్రజలు చాలా పనులు చేయించుకుంటారు. ఏ పనిలో అయినా సరే ఆధార్ ను అడుగుతుంటారు అధికారులు. చిన్న చిన్న పనులకు కూడా ఈ ఆధార్ ను ఇవ్వాల్సి వస్తుంది. ఇక చాలా మందికి లేదు ఈ ఆధార్. కొందరు మాత్రం ఆధార్ అప్డేట్ చేయించుకోలేదు. అయితే ఇప్పుడు మీరు ఆధార్ అప్డేట్ చేయించుకునే అవకాశం వచ్చింది.భారతదేశంలో దాదాపు ప్రతి పనికీ ఇప్పుడు ఆధార్ కార్డు తప్పనిసరి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడం నుంచి పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ పొందడం వరకు, మీకు ఆధార్ కార్డు అవసరం. అది లేకుండా, చాలా పనులు నిలిచిపోతాయి. మీరు చాలా సంవత్సరాల క్రితం మీ ఆధార్ కార్డును తయారు చేసుకుని, అప్పటి నుంచి దానిలోని ఏ సమాచారాన్ని అప్డేట్ చేయించుకోకపోతే, దాన్ని మళ్ళీ తనిఖీ చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అనేక ప్రభుత్వ పథకాలు, సేవల ప్రయోజనాలను పొందడానికి, మీ ఆధార్ వివరాలు సరిగ్గా ఉండాలి. అప్డేట్ చేయించి ఉండాలి. UIDAI అంటే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు ఆధార్ నవీకరణ కోసం కొత్త సౌకర్యాలను ప్రవేశపెడుతుంది. ఈ సౌకర్యాలలో ఒకటి మీరు చిరునామా రుజువు వంటి మీ పత్రాలను ఉచితంగా అప్డేట్ చేయించుకోవచ్చు. కానీ చాలా మంది దీనిపై దృష్టి పెట్టరు. ఇక ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి UIDAI ఉచిత అవకాశాన్ని అందిస్తోంది. గతంలో దీనికి గడువు జూన్ 14, 2025గా నిర్ణయించారు. ఇప్పుడు దానిని మార్చారు. ఇప్పుడు ప్రజలకు మరో సంవత్సరం సమయందఇస్తున్నారు.మీరు మీ ఆధార్ కార్డును ఇప్పుడు ఫ్రీగా జూన్ 14, 2026 వరకు అప్‌డేట్ చేసుకోవచ్చు. అయితే ఎక్కువ మంది ఆధార్ అప్డేడ్ చేయించుకోవాలని ఈ నిర్ణయం తీసుకుంది UIDAI. మీరు మీ ఆధార్ ను అప్డేడ్ చేయించుకోవాలి అనుకుంటే నా ఆధార్ పోర్టల్ https://myaadhaar.uidai.gov.in ని సందర్శించడం ద్వారా చేయవచ్చు. కానీ మీరు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లిదఅప్‌డేట్ పొందితే, మీరు అక్కడ రుసుము చెల్లించాలి. కానీ ఈ సేవ పోర్టల్‌లో ఉచితంగానే మీరు చేసుకునే అవకాశం వచ్చింది.

## భారీ వర్షాల కారణంగా
## పంబ నది స్నానాలపై తాత్కాలిక నిషేధం

**తిరువనంతపురం జూన్16 ( వెలుతురు):**
భారీ వర్షాల కారణంగా శబరిమల సన్నిధానం మరియు పంబ వద్ద పంబ నదిలో స్నానం చేయడాన్ని అధికారులు తాత్కాలికంగా నిషేధించారు. నీటి మట్టాలు పెరిగిన నేపథ్యంలో భద్రతా చర్యగా జిల్లా కలెక్టర్ ఈ నిషేధాన్ని పరిమితిని ప్రకటించారు, యాత్రికులు పంబ త్రివేణి వద్ద స్నానం చేయడం లేదా నదిలోకి ప్రవేశించవద్దని పేర్కొన్నారు. పంబ త్రివేణి వద్ద వాహనాల పార్కింగ్ కూడా తాత్కాలికంగా పరిమితం చేశారు. పంబ - సన్నిధానం మార్గంలో భారీ కురుస్తుండడంతో శబరిమల ఆలయానికి వస్తున్న యాత్రికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# అమెరికా డిమాండ్లకు నో చెప్పిన భారత్

**న్యూఢిల్లీ, జూన్16 ( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' విధానంతో ముందుకొచ్చినప్పటికీ, భారత్ ఒత్తిడి వ్యూహాన్ని తిరస్కరించి, రెండు దేశాలకూ సమాన ప్రయోజనందచేకూర్చే ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య చర్చలు సంక్లిష్టమైనవని, అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదని స్పష్టం చేశారు.డొనాల్డ్ ట్రంప్, అమెరికాతో వాణిజ్యంలో లోటును తగ్గించే లక్ష్యంతో, భారత్‌తో సహా అనేక దేశాలపై భారీ సుంకాలు విధించే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. ఏప్రిల్ 2025లో భారత వస్తువులపై 27% వరకు సుంకాలు విధించిన ట్రంప్, ఈ సుంకాలను మరింత పెంచేందుకు 90 రోజుల గడువు ప్రకటించారు. ఈ గడువు లోపు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్‌పై ఒత్తిడి తెచ్చారు. ట్రంప్, భారత్ అమెరికా వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగిస్తూ ఒప్పందం ప్రతిపాదించిందని పేర్కొన్నారు, కానీ ఈ వాదనను భారత్ ఖండించింది.విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని, అయితే ఒప్పందం రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉండాలని స్పష్టం చేశారు. 'అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదు,' అని తెలిపారు. ట్రంప్ 'జీరో టారిఫ్' వాదనను తిరస్కరిస్తూ. భారత్, వ్యవసాయం, డెయిరీ, ఆటోమొబైల్ వంటి సున్నితమైన రంగాలలో సుంకాలను తగ్గించడానికి వెనుకాడుతోంది, ఎందుకంటే ఈ రంగాలు దేశీయ రైతులు, పరిశ్రమలకు కీలకమైనవి. అయితే, విమానాలు, లగ్జరీ కార్లు, వైద్య పరికరాలు వంటి అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని ఉత్పత్తులపై సుంకాల తగ్గింపును భారత్ పరిశీలిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి.అమెరికా, భారత్‌తో 45 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని



తగ్గించేందుకు ట్రంప్ భారత్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. 2024-25లో రెండు దేశాల మధ్య వాణిజ్యం 131.84 బిలియన్ డాలర్లకు చేరింది, అమెరికా భారత్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. అయితే, భారత్ వ్యవసాయ రంగంలో సుంకాల తగ్గింపును వ్యతిరేకిస్తోంది, ఎందుకంటే ఇది దేశీయ రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. అంతేకాక, ట్రంప్ యొక్క ఒత్తిడి వ్యూహం భారత్‌లో అసంతప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా ఆయన భారత్-పాకిస్తాన్ వివాదంలో జోక్యం చేసుకునే ప్రయత్నాలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్, అమెరికాతో వాణిజ్య చర్చల్లో తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి కట్టుబడి ఉంది. గతంలో యూకే, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (EFTA) వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, అమెరికాతో కూడా సమతుల్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. భారత్, జన్యుపరంగా మార్పు చేసిన పంటలు, వైద్య పరికరాల ధరల నియంత్రణ, డేటా స్థానికీకరణ విధానాలపై అమెరికా డిమాండ్లను తిరస్కరించింది. అంతేకాక, అమెరికా సుంకాలకు ప్రతీకారంగా సుంకాలు విధించే బదులు, చర్చల ద్వారా పరిష్కారం కోసం భారత్ ఎంచుకుంది.జూలై 9న ట్రంప్ యొక్క 90 రోజుల సుంకాల విరామం ముగియనుంది, ఇది భారత్‌కు కీలకమైన గడువు. ఈ గడువులోపు ఒప్పందం కుదరకపోతే, భారత ఎగుమతులపై అధిక సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది వజ్రాలు, ఔషధాలు, ఆటో భాగాలు వంటి రంగాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, భారత్ తన సుంకాల అంతరాన్ని 13% నుంచి 4%కు తగ్గించే ప్రతిపాదనను పరిశీలిస్తోందని, దీనికి బదులుగా అమెరికా సుంకాల నుంచి మినహాయింపు కోరుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాక, భారత్ అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, రక్షణ సామగ్రి దిగుమతులను పెంచే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.భారత్, ట్రంప్ యొక్క 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' వాణిజ్య డిమాండ్లను తిరస్కరించి, సమతుల్య, రెండు దేశాలకూ ప్రయోజనకరమైన ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. వ్యవసాయం వంటి సున్నితమైన రంగాలను రక్షిస్తూనే, అమెరికాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జూలై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ చర్చల ఫలితం భారత్-అమెరికా ఆర్థిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# ఓల్డ్ సిటీలో ఏం జరుగుతోంది...

**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణలో హైదరాబాద్ అంటే విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, కులాల కలయిక. గతంలో పాతబస్తీలో మతాల మధ్య ఘర్షణలు పీక్స్ లో ఉండేవి. ఒకరిపై ఒకరు దాడులు, ప్రతి దాడులతో ఉద్రిక్త వాతావరణం నెలకొనేది. కానీ తరువాత కాలంలో ఆ పరిస్థితుల్లో క్రమంగా మార్పులు రావడం, మరీ ముఖ్యంగా మతం పేరుతో రెచ్చిగొట్టడం, హత్యలు, అత్యాచారలు చేయడం తగ్గడంతోపాటు రాజకీయ పార్టీలకు కూడా ఆ తరహా స్టఫ్ కూడా అంతగా దొరికేది కాదు. కానీ ప్రస్తుతం పాతబస్తీ చుట్టుప్రక్కల పరిస్థితులు చూస్తుంటే తిరిగి నిత్యం ఘర్షణల బాద్ గా హైదరాబాద్ ఓల్డ్ సిటీని మార్చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మతం అత్యంత సున్నితమైన అంశం. ఓ మతం మనోభావాలు దెబ్బతినేలా, మరో మతానికి చెందిన వారు వ్యవహరించకూడదు. అలా వ్యవహరిస్తే చట్టంతో కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కానీ పాతబస్తీలో తాజా పరిణామాలు చూస్తుంటే, విమర్శించే నోళ్లు , ఫిర్యాదులు చేసే చేతులు లైట్ తీసుకుందాం అనేలా రేవంత్ రెడ్డి సర్కారు వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బక్రీద్ సందర్భంగా గోవధ భారీగా జరుగుతోందని, పాలిచ్చే ఆవులను సైతం దారుణంగా బలిచ్చేస్తున్నారంటూ విహెచ్‌పీ, హిందూ సంఘాలు లబోదిబోమన్నాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం బైక్ పై వెళుతూ చూడండి ఈ గోవధ దారుణం అంటూ వీడియో విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. కానీ జరగాల్సిన తంతులలో ఏ మార్పులేదు. గోవధను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైయ్యిందనే విమర్శలు కూడగట్టుకుంది. హిందువులపై మరో మతస్తులు రాళ్లు రువ్వుతుంటే పోలీసులు చర్యలు తీసుకోలేదనే బిజెపి



ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నిరోజులు హిందువులపై దాడులు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇంతేనంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అలా గోవధను తాకిన రాజకీయాలు మతం ప్లకార్డులను తగిలించి, మత రాజకీయాలను పీక్స్‌కు తీసుకెళ్తున్నాయి. తాజాగా మలక్ పేట్ ఘటన సైతం అగ్నికి ఆజ్యం పోసేలా మతాల మధ్య చిచ్చును పెట్టే మరో ఆయుధంగా మారింది. మలక్ పేట్, అస్మాన్ ఘాట్ లోని ఎలైట్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న బ్రహ్మానందం అనే వ్యక్తిపై కొందరు మైనార్టీ యువకులు దాడి చేశారు. బిల్డర్ మనుషులుగా చెప్పుకుంటూ విచక్షణా రహితంగా కొట్టారు. అడ్డుకోబోయిన మహిళలతో సైతం దురుసుగా ప్రవర్తించారు. సెల్లార్ లో అక్రమ నిర్మాణం అడ్డుకున్నందుకే ఓ హిందువును దారుణంగా కొట్టారని తెలయడంతో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్పాట్ కు వెళ్లారు. కలిసుందామా.. కలిసుందాం.. లేదా చంపుకుందామా.. చంపుకుందాం.. అంటూ తీవ్రస్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మైనార్టీలను ఉద్దేశించి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. ఎమ్మెల్యే మాటలు మత సామరస్యం దెబ్బతినేలా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తినా, డోన్ట్ కేర్ అంటూ హిందువుల గొంతుగా బిజెపి నేతలు మాటల తూటాలు విసురుతున్నారు. ఇదే ఘటనపై తాజాగా బిజెపి నాయకురాలు మాధవిలత మరో అడుగు ముందుకేసి ఏకంగా గొడవ జరిగిన అపార్ట్మెంట్ ముందు గణపతి విగ్రహంతో చిన్న గుడి కట్టేశారు. ఇప్పుడు ఈ గుడి కూల్చండి చూద్దామంటూ సవాలు విసిరారు. హిందువులపై దాడులు చేస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు.ఇలా ఇటీవల కాలంలో రాష్ట్ర బిజెపిలో కీలక నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ దాడులపై మాత్రం ఎంఐఎం నేతలు ఎక్కడా నోరు విప్పడంలేదు. మరోవైపు బిఆర్ఎస్ కూడా మౌనమే నా భాష ఓ మూగ మనసా అంటూ చూస్తూ పోతోంది. పరిస్థితి చేయదాటక ముందే అదుపు చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మతం ముసుగులో దాడులు చేస్తే అది ఎవరైనా, చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామనే సంకేతాలు ఇచ్చిన ధాఖలాలు లేవనే అపవాదు మూటగట్టుకుంటోంది రేవంత్ సర్కార్. ఇదే అవకాశంగా తగ్గేదే లేదంటూ బిజెపి నేతలు హిందు పాలిటిక్స్‌తో ముందుకెళ్తున్నారు. ఈ మత చిచ్చు రాజకీయాలు చేస్తున్నది ఎవరు, ఎవరు అలా చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుని.. ఇక్కడితో ఆపకపోతే సామాన్య జనం బలవ్వాల్సిన పరిస్థితి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## 20న తెలంగాణ బంద్...

**వరంగల్, జూన్16 ( వెలుతురు):**
భారతదేశంలో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలతో సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ వ్యూహంలో భాగంగా.. ఇటీవల కాలంలో 'ఆపరేషన్ కగార్' పేరుతో అటవీ ప్రాంతాల్లో తీవ్రమైన గాలింపు చర్యలు చేపట్టి, మావోయిస్టులను అణచివేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. వీరిలో దశాబ్దాలుగా పార్టీలో కీలక భూమిక పోషించిన నాయకులు కూడా ఉన్నారు. కేంద్ర బలగాల ఈ చర్యలను మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శాంతియుత చర్చలకు పిలుపునిస్తున్నాయి. అయినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం వెనకడుగు వేయకుండా.. మావోయిస్టుల ఏరివేతనే తమ ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది.'ఆపరేషన్ కగార్' అనేది మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారిని బలహీనపరచడానికి, వారి కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చేపట్టిన ఒక సమగ్ర సైనిక చర్య. ఈ ఆపరేషన్‌లో సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక బలగాలు, రాష్ట్ర పోలీసు దళాలు కలిసి పనిచేస్తాయి. దట్టమైన అటవీ ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పట్టి, మావోయిస్టుల స్థావరాలను ధ్వంసం చేయడం, వారి సరఫరా మార్గాలను తెగ్గొట్టడం ఈ ఆపరేషన్ ముఖ్య లక్ష్యాలు.మావోయిస్టుల వ్యూహాలకు అనుగుణంగా, గెరిల్లా తరహా పోరాటంలో నిష్ణాతులైన బలగాలతో ఈ ఆపరేషన్ చేపడతారు. మావోయిస్టుల హింసాత్మక చర్యల వల్ల సాధారణ ప్రజలు, గిరిజనులు పడుతున్న కష్టాలకు ముగింపు పలకడమే ఈ ఆపరేషన్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. అయితే.. ఈ ఆపరేషన్ల సమయంలో అమాయకులు కూడా బలవుతున్నారని.. సరైన న్యాయ ప్రక్రియ పాటించడం లేదని మానవ హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి.. శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాయి.'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా ఖండిస్తూ.. దానికి నిరసనగా మావోయిస్టులు ప్రతిస్పందించారు. ఈ నెల 20వ తేదీన తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బంద్‌కు పిలుపునిచ్చారు. 'తెలుగు రాష్ట్రాల బంద్‌కు ప్రజలు సహకారం అందించి, విజయవంతం చేయాలని' కోరుతూ మావోయిస్టు నేత జగన్ పేరుతో ఒక లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో తమ డిమాండ్లను, ఆపరేషన్‌పై తమ వ్యతిరేకతను తెలియజేశారు.మావోయిస్టు నేతలు బంద్‌కు పిలుపునివ్వడంతో.. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఏఓబీ (ఆంధ్ర-ఒడిశా సరిహద్దు), తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులతో పాటు అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతను గణనీయంగా ముమ్మరం చేశారు. ప్రధాన రహదారులపై, సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద ఇరువైపులా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మావోయిస్టులు బంద్ సమయంలో విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో.. బలగాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ప్రజల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇది స్థానిక జనజీవనంపై, వ్యాపార కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

## 18 ప్లాట్లు 142 కోట్లు...
## కాసులే.. కాసులు..

**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే రాజకీయ కథనం వెలుగులోకి వచ్చింది. అయితే, KPHB వంటి కీలక ప్రాంతాల్లో ఇటీవలి లావాదేవీలు ఈ కథనాన్ని ఖండిస్తున్నాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డు నిర్వహించిన తాజా వేలం ఫలితాలు, నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఇప్పటికీ బలంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఫేజ్ 7లో 18 ఓపెన్ ప్లాట్‌ల వేలం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డు రూ.142.78 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఈ వేలంలో చదరపు గజానికి సగటు ధర రూ.2.38 లక్షలుగా నమోదైంది, అత్యధిక బిడ్ రూ.2.98 లక్షల చొప్పున ప్లాట్ నంబర్ 22కి లభించింది. 84 మంది బిడ్డర్లు పాల్గొనడం, ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌పై ఆసక్తి ఎంత ఉందో తెలియజేస్తోంది. 198 నుంచి 987 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్‌లు, హైదరాబాద్‌లో భూమి ధరలు ఇప్పటికీ గణనీయమైన డిమాండ్‌లో ఉన్నాయని సూచిస్తున్నాయి.కేపీహెచ్‌బీతోపాటు, కోకాపేట, శంకర్‌పల్లి, తెల్లాపూర్ వంటి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనూ గణనీయమైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడులు, కొనుగోళ్లు మార్కెట్ బలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ డేటా ఆధారంగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు చెప్పే కథనం నిజానికి ఆధార రహితంగా కనిపిస్తోంది.అధిక డిమాండ్, పోటీ: KPHB వేలంలో 84 మంది బిడ్డర్ల భాగస్వామ్యం, నగరంలో భూమి కోసం ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తుంది. చదరపు గజానికి రూ.2.98 లక్షల వంటి రికార్డు ధరలు, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను పెట్టుబడిగా చూసే ఆసక్తిని సూచిస్తున్నాయి.శివారు ప్రాంతాల అభివృద్ధి: కోకాపేట, తెల్లాపూర్ వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లు, వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉండటం వల్ల ఆకర్షణీయంగా మారాయి. ఈ ప్రాంతాల్లో కొత్త రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తున్నాయి.రాజకీయ కథనాలపై అనుమానం: రియల్ ఎస్టేట్ మందగించిందనే వాదనలు రాజకీయ ఉద్దేశాలతో కూడినవిగా కనిపిస్తున్నాయి. కేపీహెచ్‌బీ వంటి లావాదేవీలు, ఈ కథనాలను తోసిపుచ్చే ఆధారాలను అందిస్తున్నాయి. కేపీహెచ్‌బీలో జరిగిన రికార్డు స్థాయి వేలం, ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న లావాదేవీలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పటికీ బలమైన డిమాండ్‌లో ఉందని స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ మార్పులు లేదా కథనాలు మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేయలేదని ఈ డేటా సూచిస్తోంది. పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు హైదరాబాద్‌ను ఇప్పటికీ లాభదాయకమైన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా చూస్తున్నారు.

# రాజాసాబ్ టీజర్ విడుదల
## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ

రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది. 148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.





# డబుల్ డోస్
### వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత



ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.

# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# లండన్‌లో జాన్వీ అందాల విందు



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

- రొయ్యూరు అటవీ సమీపంలో ఉద్రిక్తత వాతావరణం



**ములుగు జూన్16 ( వెలుతురు):**
ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..




**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

## రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

- మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..



**మహబూబాబాద్ జూన్16 ( వెలుతురు):**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. అయితే దీనిపై కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టులు కవర్ చేస్తుండగా, సదరు నాయకులు మాత్రం ఇదంతా ఎందుకు కవర్ చేస్తున్నారనంటూ ఫైర్ అవుతున్నారు. ఈక్రమంలోనే మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు. ఇటీవల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి.

# ఇరాన్‌పై అణుదాడికి ఇజ్రాయెల్ కుట్ర

- అదే జరిగితే పాక్ రంగలోకి దగుతుంది
- ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి వ్యాఖ్యలు
- రెజాయ్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన పాక్ రక్షణ మంత్రి

**టెహ్రాన్,జూన్16 ( వెలుతురు):**



ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

# ట్రంప్‌ను అంతమొందించే కుట్ర

*ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు*

**జెరూసలెం జూన్16 ( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందించడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు.



తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమి, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

# పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

*ఇద్దరికి గంజాయి పాజిటివ్*

**హైదరాబాద్, జూన్16 ( వెలుతురు):**
తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్‌ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్‌ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.



# మేఘాలయ హనీమూన్ కేసు.. షాకింగ్ నిజాలు

**భోపాల్, జూన్16 ( వెలుతురు):**
దేశవ్యాప్తంగా మేఘాలయ ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో అవాక్కవడం పోలీసుల వంతవుతున్నదిఅప్పట్లో బాలీవుడ్లో ఓ సినిమా వచ్చింది. పెద్దలు మాత్రమే చూసే విధంగా ఆ చిత్రాన్ని రూపొందించారు. అందులో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ.. తన ప్రియుడు సహాయంతో భర్తను అంతం చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. చివరికి దొరికిపోతుంది. ఆ సినిమా మాదిరిగానే సోనం వ్యవహరించినట్టు కేసు దర్యాప్తులో వెల్లడైన నిజాల ద్వారా తెలుస్తోంది. రఘు వంశీ తో వివాహం చేరడానికి అంటే ముందే సోనం ప్రేమలో ఉంది. అయితే ఆమె ప్రేమను ఇంట్లో కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా అతనితో వివాహం జరిపించడానికి ఏమాత్రం అంగీకరించలేదు. కుటుంబ సభ్యులు ఒత్తిడి తీసుకురావడంతో రఘువంశీని వివాహం చేసుకుంది. వివాహం చేసుకున్న తర్వాత అతడిని భర్తగా అంగీకరించలేకపోయింది. అంతేకాదు అతడిని అంతం చేస్తే ప్రియుడితో కలిసి జీవితాన్ని కొనసాగించవచ్చని తప్పుడు అంచనా వేసింది. ఇందులో భాగంగానే తన భర్తను హనీమూన్ నిమిత్తం మేఘాలయ తీసుకెళ్లింది. అక్కడ శారీరకంగా కలవడానికి ఒప్పుకోలేదు. పైగా కామాఖ్య దేవి ఆలయంలో పూజలు చేసిన తర్వాతే



శారీరకంగా ఒక్కటవుదామని అతని ముందు ప్రతిపాదన ఉంచింది.. దీంతో అతడు ఆమె చెప్పినట్టు విన్నాడు. కామాఖ్య ఆలయానికి వెళ్ళినప్పుడు.. అక్కడే అతని అంతం చేయాలని భావించింది.. ఆ తర్వాత కూడా సోహ్రా అనే ప్రాంతంలో అంతం చేయడానికి ప్రయత్నించింది. దానికంటే ముందు గుహవాటి ప్రాంతంలోనే తొలిసారి అతని అంతం చేయాలని ప్రయత్నించింది. ఇలా మూడుసార్లు ఆమె ప్రయత్నాలకుఫలమయ్యాయి. రఘువంశని అంతం చేయడానికి మూడుసార్లు ప్రయత్నాలు చేయడం.. అవి విఫలం కావడంతో సోనం నాలుగోసారి గట్టి ప్రణాళిక రూపొందించింది. తన ప్రియుడిని మేఘాలయకు రప్పించుకుంది. అంతకుముందు నుంచి అతడు అక్కడ ఉంటున్నప్పటికీ.. నాలుగో సారి మాత్రం గట్టి ప్రణాళిక రూపొందించారు. రఘు వంశీని కావాలని కొండ ప్రాంతానికి తీసుకెళ్లిన సోనం.. ఆ తర్వాత అతడిని అక్కడే అంతం చేయించింది. ప్రియుడు, ఇతర నిందితులు రఘువంశీని అంతం చేస్తుండగా.. సోనం దగ్గరుండి చూసింది. అతడు చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాత.. మేఘాలయ నుంచి వెళ్లిపోయింది. రకరకాల ప్రాంతాలు తిరిగింది. తన ఫోన్ కూడా పగలగొట్టింది. తనను ఎవరో అపహరించారు అనే నాటకం కూడా ఆడింది. అయితే పోలీసులు అత్యంత లోతుగా దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో సోనం అసలు వ్యవహారం బయటికి వచ్చింది. ఇక ప్రస్తుతం కస్టడీలో ఉన్న సోనం ను పోలీసులు విచారిస్తుండగా.. సంచలన నిజాలు వెలుగుచూస్తున్నాయి. కాగా సోనం ఈ స్థాయిలో దారుణానికి పాల్పడిన నేపథ్యంలో.. ఆమెపై ఎంత కఠినమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు రఘువంశీ కుటుంబాన్ని వారు పరామర్శించారు.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం

**ఎన్టీఆర్ జిల్లా, జూన్16 ( వెలుతురు):**
ఎన్టీఆర్ జిల్లాలో మరో మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టీడీపీకి చెందిన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అయితే కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితంపై తీవ్ర ఉత్కంఠం నెలకొంది. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దగ్గరుండి మరీ అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో తీర్పు ఫలితం అధికారుల వద్దకు వచ్చింది. ఈ క్రమంలో భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్‌ను తెరిచి.. ఫలితాలను ప్రకటించారు అధికారులు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరికాసేపట్లో కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్‌లుగా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం



చేయనున్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి మొత్తం 29 వార్డులు ఉన్నాయి. ఇందులో 14 టీడీపీ, 14 వైసీపీ సరి సమానంగా కైవసం చేసుకున్నాయి. అలాగే ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఈ క్రమంలో ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీకి మద్దతు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ సీట్లు 15కు చేరాయి. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ సొంతమైంది. మరోవైపు 14 మంది వైసీపీ కౌన్సిలర్లకు గాను కేవలం 8 మంది సభ్యులు మాత్రమే హాజరవగా.. మిగిలిన వారు గైర్హాజరయ్యారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com